తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య మాస పత్రిక

# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

మార్చి-2021
వెల: రూ.20



100 మంది కార్టూనిస్టుల
కార్టూన్ ప్రదర్శన

శ్రీమతి గోవిందరాజు సీతాదేవి స్మారక
కార్టూన్ పోటీ ఫలితాలు

శ్రీ గుడిబండి వెంకట రెడ్డి నిర్వహించిన
కార్టూన్ పోటీ ఫలితాలు



Cartoonist మిత్రులకు
ఖతర్నాక్ Offer
రోజుకో టీ ఖర్చుతో
సొంత* Website !


Rs. 12/ * Per Day


Get Yor Own
WEBSITE @
the cost of
a Tea


Surya toonS .com
com in net
హాస్యానందం
Special DiscounT
వివరాలు లోపలి పేజీల్లో


# ఆనందంగా హాస్యానందం ప్రత్యేక సంచిక అందుకుంటున్న ప్రముఖులు



























స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

# హాస్యానందం

సంపూర్ణహాస్య మాస పత్రిక

సంపాదకులు: రాము.పి

మార్చి–2021
18వ సంవత్సరం ✦ 201 వ సంచిక

Publisher& Editor- Ramu.P

Full Pillar- Bnim

Well Wishers:
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Mallik, Sanku

D.T.P
P. Ramalakshmi, 9440304993

Perpetuals
A.Dayakar, Ramakrishna,
Lepakshi, Bannu, Krishna
Bachi,Nagisetty, Nagraj, Venkat



ముఖచిత్రం: క్రితి శెట్టి

సంవత్సర చందా
రూ.300/-

2 సంవత్సరాల చందా
రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)

జీవిత చందా
రూ.5000/-లు

Editorial Office: **HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503,**
Mangalagiri Mandal, Guntur dist.
Ph : **9849630637**
email: **hasyanandam.mag@gmail.com**

**Hyderabad & Secunderabad Distributors:**
M.Panduranga, **Risingsun News Agency**
Abids, Hyderabad. Cell. 9666680857.

## హాయ్...హాస్యానందంగా...

**హాస్యానందం అభిమానులకు...**
**ఆప్తులకు... సన్నిహితులకు**
**హాస్యాభివందనాలు.**

ప్రతి ఒక్కరికీ సొంత అభిప్రాయాలు, ఆలోచనలు, నిర్ణయాలు ఉండాలి. వ్యక్తిగతమైన ఆలోచనలు మన వ్యక్తిత్వాన్ని వ్యక్తపరుస్తుంది. మనం కొందర్ని చూసి స్ఫూర్తి పొంది కొన్ని పనులు చేస్తుంటాం. మనం స్ఫూర్తి పొందిన ఆ వ్యక్తి దానికి అర్హులో కాదో ముందుగా తెలుసుకోవాలి. అంతేకానీ ఎవర్ని పడితే వారిని 'స్ఫూర్తిప్రదాతలు' చేసేయొద్దు!

'స్ఫూర్తిప్రదాతలు' అనేది గొప్ప మాట!

మనకు సహాయం చేసారనో... మనం కష్టాల్లో ఉంటే మనకు అండగా ఉన్నారనో వారిని 'స్ఫూర్తి' గా తీసుకోవటం తప్పు కాదు గానీ... మన 'విజ్ఞతతో' ఆ వ్యక్తి నుంచి ఏం స్ఫూర్తి పొందామో మనకి మనం ప్రశ్నించుకోవాలి!

ఒకరి వలన ప్రభావితమై తీసుకునే నిర్ణయాలు మనకంటూ ఓ 'వ్యక్తిత్వం' లేకుండా చేస్తుంది. మన చదువులు, లోకజ్ఞానం, మనం చూసిన, చూస్తున్న ప్రపంచం మనకి చాలా విషయాలు నేర్పిస్తుంది. వాటిలో మంచి చెడులను బేరీజు వేసుకుని మంచిని ఆచరిస్తూ అదే మన 'వ్యక్తిత్వం' అనేలా ప్రవర్తిస్తే మనకంటూ ఓ గుర్తింపు లభిస్తుంది. నా ఉద్దేశం 'స్ఫూర్తి' పొందవద్దని కాదు. దానికి వారి అర్హత పరిగణలోకి తీసుకోండి!

మన అనుభవాలే మనకి మార్గదర్శకాలుగా అనుసరిద్దాం! మనకంటూ ఓ వ్యక్తిత్వం ఏర్పరచుకుందాం!

అందరూ ఆనందంగా...
ఆరోగ్యంగా ఉండాలని
కోరుకుంటూ...



Ramu.P

**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

Smile in every page Satisfaction in every smile

నవ్వుకు కారణం ఆనందం!

## ఎక్కడెక్కడ ఏ ఏ నవ్వులున్నాయో...

### కథలు


| | | |
|---|---|---|
| మహా 'బలి' | మేడా మస్తాన్ రెడ్డి | -18 |
| అడ్మిన్ ఆనందరావ్ | గంగాధర్ వడ్లమన్నాటి | -22 |
| మెమొరీ మాణిక్యం | డా॥ చివుకుల పద్మజ | -28 |
| చిల్లర దెయ్యం | సాయిలక్ష్మి ఉత్తరాపల్లి | -32 |
| అనుకున్నదొక్కటి | దుర్గమ్ భైతి | -38 |
| యక్షిణి 2020! | దినవహి సత్యవతి | -42 |


### సీరియల్స్




లక్కీఫెలో- జి.రవికిరణ్

12

ఇందు చందు-నవ్వులవిందు

కండ్లకుంట శరత్‌చంద్ర

34




### శీర్షికలు


| | | |
|---|---|---|
| శంకర్‌గారి రేఖాశీస్సులు | | -8 |
| ఈ నెల ప్రోత్సాహక బహుమతులు | | -9 |
| ఫన్‌పంచ్ | గుండు సుదర్శన్ | -26 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -30 |
| సైలెన్సర్ | దయాకర్ | -40 |
| తర్కారావు కథలు | గంగాధర్ వడ్లమన్నాటి | -48 |
| మూగమనసులు | రఘు, వనజశ్రీ | -49 |














**కథలకు బొమ్మలు:** చైతన్య, కృష్ణ, దయాకర్, వెంకట్, మాధవ్, కీర్తి

### ప్రత్యేకం






హాస్యానందం
200వ సంచిక
విజయోత్సవం

10





శ్రీమతి గోవిందరాజు
సీతాదేవి స్మారక కార్టూన్
పోటీ ఫలితాలు

16





శ్రీగుదిబండి వెంకట రెడ్డి
నిర్వహించిన
కార్టూన్ పోటీ ఫలితాలు

20


### ఈ సంచికలో కార్టూనిస్ట్‌లు

- సరసి
- బాచి
- నాగిశెట్టి
- రామ్‌శేషు
- దయాకర్
- కృష్ణ
- గాంధి
- శర్మ
- అర్జున్
- ఎన్.పి.ఎస్.రావు
- తోపల్లి ఆనంద్
- పద్మ
- జెన్నా
- డా.పూతేటి
- శ్రీధర
- విజయ్
- జైదాస్
- పైడి శ్రీనివాస్
- హేమంత్
- ప్రసిద్ధ
- పుష్ప
- వనజశ్రీ
- ప్రభాకర్
- భార్గవి
- పెండేల
- వందన శ్రీనివాస్
- శంబంగి
- చక్రవర్తి
- టి.ఆర్.బాబు
- శ్రీ
- నాథ్
- ప్రసాద్ కాజ
- పూర్ణ
- భగవాన్
- శివప్రసాద్
- రామారావ్
- అత్తలూరి
- వర్చస్వి
- నాగేంద్ర
- దొరశ్రీ
- సరయూ
- ఎస్.ఎ.రెడ్డి
- రఘు

# కార్టూనిస్టులకి కూడా 'డాట్ కామ్' అవసరమా!?

పై హెడ్డింగ్ లో ప్రశ్న సూటిగా సుత్తిలేకుండా వున్నట్లే, సమాధానం కూడా అంతే సూటిగా చెప్పాలంటే,

Yes! అవసరమే, ఒక్క కార్టూనిస్టులకే కాదు కార్పెంటర్ నుంచి కార్ పెయింటర్ దాకా, కుట్లు అల్లికలనుంచి హస్తకళల నేర్పరి దాకా, ప్రొఫెషన్ ఏదైనా – క్రియేషన్ ఎలాంటిదైనా ప్రతి ఒక్కరికీ ఓ గ్లోబల్ గుర్తింపు కల్పించేదే –website.

ఏ కార్టూనిస్టుకైనా, కళాకారుడికైనా మొదట కావాల్సింది గుర్తింపు. తర్వాత తన కళను ప్రదర్శించేందుకు ఓ మంచి వేదిక. ఒకప్పుడు పత్రికల స్వర్ణయుగంలా వున్న రోజుల్లో, దిన, వార, మాస పత్రికల ప్రోత్సాహంతో ఎంతోమంది ఆర్టిస్టులు – కార్టూనిస్టులు పేరు ప్రఖ్యాతులు గడించారు.

కానీ నేడు ఆ పత్రికలూ లేవు... ఆ పరిస్థితులూ లేవు!

ఈ క్రమంలో ఎంతోమంది గొప్ప కార్టూనిస్టులు సైతం, సరైన ప్రోత్సాహం లేక కమర్షియల్ ఆర్ట్స్ వైపు లేదా ఇతర ఉద్యోగాలవైపు మళ్లి పోతున్నారు. ఇప్పుడు కార్టూనిస్టులని, హాస్య రచయితలని, రచయిత్రులనీ 'హాస్యానందం' తనవంతు బాధ్యతగా ప్రోత్సహిస్తున్న విషయం తెలిసిందే.

అదే కమిట్మెంట్‌తో మరో అడుగుముందుకేసి, **హాస్యానందం – SURYA TOONS** సౌజన్యంతో, ప్రతి ఒక కార్టూనిస్టుకి ఒక Website అందించే ఆలోచన చేయడం జరిగింది. అదికూడా– అతి తక్కువ ఖర్చుతో. (రోజుకు 10 రూపాయలకే) ఒక సంవత్సరం పాటు **ఫ్రీ మైంటెనెన్సు**తో కేవలం రూ 3,650/– లకే, ఎటువంటి లాభాపేక్ష లేకుండా చేసి ఇవ్వడం జరుగుతుంది.

మీ ఛాయస్ మేరకు మీ Website పేరుకు అందుబాటులో వున్న .com / .in లేదా .net సెలెక్ట్ చేసుకోవాల్సి ఉంటుంది.

ఇందులో 5 పేజీలు, మీ Contact information తో పాటు – మీ పాత – కొత్త కార్టూన్ల గేలరీ ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. Social Mediaలో మీరు షేర్ చేసిన లింకు ద్వారానే కాకుండా – గూగుల్ సెర్చ్ ద్వారాకూడ కార్టూన్ల గేలరీ ప్రపంచానికి తెలుస్తుంది.

కాబట్టి, మీ ఉన్నతి కోసం చేసే, మా ఈ ప్రయత్నాన్ని ఆదరించి, విజయవంతం చేస్తారని ఆశీస్తూ... వచ్చేనెల 13 కల్లా మీ సొంత Website లాంచ్ చేసి–ఉగాదికి స్వాగతం పలుకుదాం!

**ఏమైనా సందేహాలుంటే ఈ మెయిల్‌లో సంప్రదించండి–**
suryatoons@gmail.com







**రా**ముగారు ఇచ్చిన హాస్యానందం 200 సంచిక అందుకున్నాను. నా ఆపరేషన్స్, నా ఓపిడి కూడా పక్కన పెట్టి ఆ సంచిక మొత్తం చదవడానికి నాకు రెండు గంటలు పట్టింది. అద్భుతంగా ఉంది. అంత మంది హాస్య నటుల గురించి ఒక ప్రత్యేక సంచిక తీసుకురావటం చాలా గొప్ప విషయం. నాకు హ్యూమర్ అంటే తెగ పిచ్చి. అలాంటి హ్యూమర్‌తో 200 సంచికలు ఏమాత్రం ఇబ్బంది లేకుండా, ఏ రకమైనా గ్యాప్ లేకుండా తీసుకొచ్చినందుకు రాముగారు అభినందనీయులు. ఆయన ఇలాగే ఈ హాస్యానందాన్ని వేల వేల సంచికలు తీసుకురావాలని, దానికి నా సపోర్ట్ ఎప్పుడూ ఉంటుందని చెప్తూ....

**–డా॥ గురవారెడ్డి, సన్‌షైన్ హాస్పిటల్స్, హైదరాబాద్**



**✦ డాక్టర్ మోపిదేవి విజయగోపాల్, విశాఖపట్టణం**


**హా**స్యానందం ఫిబ్రవరి సంచిక హాస్య తారల ప్రత్యేక సంచిక చేసాను. చాలా బాగుంది. నేను సైకియాట్రిస్ట్‌ని. నా దగ్గరకు వచ్చే చాలామందితో నేను 'ఆనందంగా ఉండండి... మంచి మంచి హాస్య రచనలు చదవండి' అని చెప్తుంటాను. ఇకనుండి 'ఆనందంతో ఆరోగ్యంగా ఉండటం కోసం 'హాస్యానందం' కొని చదవండి' అని చెప్తాను. మీకు అభినందనలు.

**✦ డాక్టర్ కప్పుగంతు రామకృష్ణ, విజయవాడ**

**హా**స్యానికి కీర్తి కిరీటం...తెలుగులో వెలువడు తున్న ఏకైక హాస్య మాస పత్రిక 'హాస్యానందం' పత్రికకు ఈ పదం అచ్చుగుద్దినట్లు అక్షరాలా సరిపోతుంది. నిజమే మరి. ఒకటా... రెండా... ఏకంగా 200 సంచికలు విడుదల కావటం అంటే మాటలు (నవ్వులు) కాదు. సాధారణ పిచ్చి పిచ్చి రాతలు, కుళ్ళు జోకులు, మితిమీరిన శృంగార వర్ణనలు చొప్పిస్తున్నా పత్రికలు నడపలేకపోతున్న ఇప్పటి రోజుల్లో ఇంటిల్లిపాదీ కలిసి కూర్చుని చదువుకునేంతటి ఉత్తమ సంస్కారంతో నిండిన హాస్యాన్ని అందిస్తూ మార్కెట్‌లో నిలదొక్కుకోవటం అంటే పెద్ద సంచలనమే మరి.

ఈ ప్రత్యేక సంచిక ఎంత ముచ్చటగా ముస్తాబైందంటే... ముట్టుకుంటే మాసిపోతుందేమో అనిపించేంత ముద్దొస్తోంది. తెలుగు సినీ రంగంలో చిరస్మరణీయులైన నాటి, నేటి హాస్య నటీనటుల జీవన రేఖాచిత్రాలతో ఈ సంచికను ప్రత్యేకంగా... ప్రతి పేజీనీ సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు రాముగారు. అద్భుతమైన విషయాలెన్నో ఈ పత్రికలో ఉన్నాయి. కలకాలం భద్రంగా దాచుకోదగిన సంచిక ఇది. ఇందులో విషయ సేకరణ చేసిన శ్రీసరయూ శేఖర్‌గారికి అభినందనలు. హాస్యం అంటే ఇష్టపడే ప్రతి తెలుగు పౌరుడూ చదివి తీరాల్సిన పత్రిక ఇది. ఒక్కసారి చది వితే చాలు–హాస్యానందం మీఇంటి సభ్యురాలై పోతుంది. అమ్మ తోడు... అనుమానం లేకుండా చెబుతున్నా ఈ మాట.

పత్రికారంగంతో అనుబంధం ఉన్న వాడిని కావటం తో చెబుతున్నా– రాముగారు చేస్తున్నది మాట కందని నవ్వులయజ్ఞం. తెలుగు నవ్వుల లోకం ఆయనకు రుణ పడి ఉంటుంది. సందేహం లేదు.




**✦ జీడిగుంట నరసింహమూర్తి, బెంగళూరు**

**చా**లా రోజులనుండి వెండితెర హాస్యనటుల సమగ్ర జీవిత చరిత్రలను ఒకచోట చూడాలని కోరికగా వుండేది. ఇప్పుడు ఆ కోరిక నవ్వుల తెర తారల ప్రత్యేక సంచికగా హాస్యానందం మాస పత్రిక 200వ సంచిక తీర్చింది.

ఈ సంచికను డాక్టర్ శ్రీ గురవారెడ్డి గారు సన్‌షైన్ హాస్పిటల్‌వారి ప్రోత్సాహంతో, మరెంతోమంది ఆత్మీయ మిత్రుల అండదండలతో విషయ సేకరణ చేసి ఈ తరం వారికి కూడా ఆనాటి, ఈనాటి హాస్య నటీనటుల గురించి ఎన్నో ఆసక్తికరమైన విషయాలను కళ్ళముందు సాక్షాత్కరింప చేసిన హాస్యానందం సంపాదకులు, విషయసేకరణ చేసిన గౌరవ సంపాదకులు శ్రీ సరయూ శేఖర్, వందకు వందశాతం కృతకృత్యులయ్యారు. హాస్య పత్రికలు కరువైన ఈ కాలంలో హాస్యాన్ని బ్రతి కిస్తూ జీవితంలో హాస్యం ఒక ముఖ్య భాగంగా, ఆరోగ్య ప్రదాయనిగా కలకాలం జీవనదిలా సాగిపోవాలన్న తలంపుతో రెచ్చించిన ఉత్సాహంతో ముందుకు దూసుకుపోతున్న హాస్యానందం సంపాదకులు రాముగారికి భగవంతుడు మరింత శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని కోరుకుందాం.

**✦ తిరుకోవెల భాస్కర్, హైదరాబాద్**

**ఫి**బ్రవరి హాస్యానందం తెరతారల నవ్వుల పత్రిక ఎందరో నటీ నటుల జీవిత విషయాలను సంపూర్ణంగా వివరించారు. ఈ సంచికలో నటీనటుల వివరాలు సేకరించిన సరయూశేఖర్‌గారు అభినందనీయులు. ప్రతినెలా కొంగ్రొత్త సొంపులతో ప్రచురిస్తున్న మీ ఆలోచనా రవళి సృజనకి నా శుభాభినందనలు.

**✦ డాక్టర్ సుధారాణి, హైదరాబాద్**

**హా**స్యానందం 200వ సంచిక అద్భుతంగా ఉంది. ఇంతమంచి పుస్తకం ఇరవై రూపాయలకే అందించటం మీ చిత్తశుద్ధికి నిదర్శనం. పెద్ద పెద్ద సంస్థలే లాభాపేక్ష లేకుండా ఏ పనీ చేయడం లేదు. మీ 200వ 'స్మైలు స్టోన్' అందరికీ అందుబాటు ధరలో ఉంచి చాలా మంచి పని చేసారు. మీ ఈ ప్రయత్నంలో మీకు సహకరించిన అందరికీ నా అభినందనలు.

# తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం 2021 సందర్భంగా

## కార్టూన్ పోటీలు




**శ్రీ తలిశెట్టిరామారావు జయంతి మే,20**

**తెలుగు కార్టూనిస్టుల దినోత్సవం** సందర్భంగా

హాస్యానందం నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మకమైన ఈ కార్టూన్ పోటీలో

మన కార్టూనిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతూ...

| | | |
|---|---|---|
| మొదటి బహుమతి | - ₹ 10,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| రెండవ బహుమతి | - ₹ 6,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| మూడవ బహుమతి | - ₹ 4,000/- | + ప్రశంసా పత్రం + జ్ఞాపిక |
| విశిష్ట బహుమతులు (20) | - ₹ 1,000/- | + ప్రశంసా పత్రం |




**బాపురమణ కార్టూన్ పురస్కారం-2021**

2020 జనవరి నుండి 2021 జనవరి దాకా మీరెన్నో పత్రికల్లో, వెబ్ మెగజైన్‌లలో ఎన్నెన్నో మంచి కార్టూన్లు వేసి ఉంటారు. వాటిలో మీకు బాగా నచ్చిన కార్టూన్ ఒక్కటి (ఎప్పుడు పబ్లిష్ అయిందో ఆ తేదీతో పాటు) పంపిస్తే వాటిల్లో ఒక దానికి బాపు రమణ పురస్కారం ఇస్తూ సన్మానించాలని నిర్ణయించాం! **8000 రూపాయల పురస్కారం** తో పాటు... ప్రశంసా పత్రం, సత్కారం.




ప్రముఖ కార్టూనిస్ట్ శ్రీ శేఖర్ పేరిట **శేఖర్ అవార్డు 2021** కార్టూన్ పోటీకి **'సోషల్ మీడియా'** అనే అంశంతో కార్టూన్లు ఆహ్వానిస్తున్నాం! **10,000 రూపాయల పురస్కారం** తో పాటు ప్రశంసాపత్రం, మెమెంటో.




బాపురమణ అకాడమీ, ఆత్రేయపురం-హైదరాబాద్ వారు ప్రముఖ కార్టూనిస్ట్ కుమారి రాగతి పండరి జ్ఞాపకార్థం ఓ మహిళా కార్టూనిస్ట్‌కి **కుమారి రాగతి పండరి పురస్కారం-2021** అందజేస్తున్నారు. వివరాలు హాస్యానందం మే2021 సంచికలో...

కార్టూన్లు మాకు చేరవలసిన ఆఖరి తేదీ- **2021, 1, ఏప్రియల్**

కార్టూన్లు ఈ మెయిల్‌కి పంపవలెను- **hasyanandampoteelu@gmail.com**

# Happy Birthday

## Shankar గారి రేఖాశీస్సులు



'మార్చి' లో పుట్టిన కార్టూనిస్ట్ మిత్రులందరికీ
**జన్మదిన శుభాకాంక్షలు.** -హాస్యానందం



చిన్నన్న- మార్చి, 01



శంకర్- మార్చి, 03



మాధవ్-మార్చి, 07



కాశ్యప్-మార్చి, 8



అక్బర్-మార్చి,10



ఏవీఎమ్-మార్చి,12



నర్సిం-మార్చి,15



పద్మదాస్- మార్చి,17



ప్రభాకర్-మార్చి,20



వడ్డేపల్లి వెంకటేష్-
మార్చి, 21



రామ్‌ప్రసాద్-
మార్చి, 29



ఎమ్.ఎమ్.మురళి-
మార్చి, 30

(అక్షజ్ఞవారి 'మన కార్టూనిస్టుల రూపురేఖలు' సౌజన్యంతో)

## ఈ నెల ప్రోత్సాహక బహుమతులు

### ది బెస్ట్ కార్టూన్ ఆఫ్ ది మంత్ ! / ప్రోత్సాహక బహుమతి: రూ.1000/-

మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో **కార్టూన్ ఇష్టులు శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు** ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి **ఒక మంచి కార్టూన్‌కి రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.



ఈ నెల బెస్ట్ కార్టూనిస్ట్- **కృష్ణ కిషోర్** **కార్టూన్ 51 వ పేజీలో**





కార్టూన్‌ని ప్రాణంగా ప్రేమించిన **శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం** కార్టూన్ కళని ఆరాధిస్తున్న కార్టూనిస్ట్‌లకు **వాగ్దేవి పురస్కారం-** ప్రతినెలా ఒక కార్టూనిస్ట్‌కి **1000 రూపాయలు& ప్రశంసాపత్రం** **శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు** అందజేస్తున్నారు.




ఈ నెల పురస్కార గ్రహీత **-టి.ఆర్.బాబు**

కార్టూనిస్ట్ **శ్రీ జె.ఎస్.ఆర్. (జె.శ్రీరామచంద్రమూర్తి గారు)** వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలని హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి **ప్రతినెలా 500 రూపాయలు బహుమతిగా ఇస్తున్నారు.**






కార్టూనిస్టులపై ప్రేమతో, వాత్సల్యంతో **శ్రీకుప్పచ్చి సుందరేశయ్య, శ్రీమతి సత్యవతి** (కోవూరు) **వార్లు** కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి **ప్రతినెలా 500 రూపాయలు బహుమతిగా ఇస్తున్నారు.**

# హాస్యానందం 200వ సంచిక విజయోత్సవం

హాస్యానందం గత 18 సంవత్స రాలుగా తెలుగు పాఠకులను నవ్విస్తూ, అలరిస్తూ హాస్యం పంచుతూ దిగ్విజయంగా 200 సంచికలు పూర్తి చేసుకుంది. అయితే, ఓ పత్రిక, అందునా ఓ హాస్య మాస పత్రిక 200 సంచికలు పూర్తిచేసుకోవడం అంటే, అది అంత తేలికైన విషయం కాదు. అలానే, పత్రిక నడకకు, కేవలం వనరులు ఉంటేనే సరిపోదు. వాటిని సక్రమంగా వినియోగించుకోగలగాలి. పత్రికను తీర్చిదిద్దడం ఒక ఎత్తైతే, దానిని పాఠకులోకానికి చేరువయ్యేలా చేయడం మరో ముఖ్యమైన విషయం. వీటన్నిటినీ సమం చేస్తూ, శరవేగంగా ముందుకు సాగుతున్న పత్రిక హాస్యానందం.




హాస్యానందం 200వ సంచిక 'స్మైలురాయి'ని దాటిన సందర్భంగా ఫిబ్రవరి14 న విశాఖ పట్టణం పౌర గ్రంథాలయంలో 200వ సంచిక ఆవిష్కరణ మరియు విజయోత్సవ సభను ఘనంగా నిర్వహించారు.

ఈ సభకు గల ముఖ్య విశేషం ఏమిటంటే, పత్రికతో మొదటి నుంచి సుదీర్ఘ ప్రయాణం చేసి, పత్రికకు చేయూతనిచ్చిన రచయితలను, కార్టూనిస్టులను అతిథులుగా ప్రకటించి గౌరవించడం. పత్రికకు వెన్నుదన్నుగా నిలిచిన సాహితీ మిత్రులను ఇలా గౌరవించడం, బహుశా ఇదే మొదటిసారి అని నా నమ్మకం.

శ్రీ మేడామస్తాన్ రెడ్డిగారి నిర్వహణలో సభ ఆసాంతం ఆహ్లాదంగా సాగింది.

ముందుగా 'జూనియర్ రాజబాబు' శ్రీ ఆనందబాబుగారు చేసిన మిమిక్రీ, నృత్యప్రదర్శన హాస్యాభిమానులకు నవ్వులతో ఆహ్వానం పలికింది.

అతిథులుగా విచ్చేసిన శ్రీయుతులు బాలిగారు, హాస్యానందం రాముగారు, భువన్‌గారు, శేఖర్‌గారు, కోనే నాగ వెంకటఆంజనేయులుగారు, పి.వి.రామశర్మగారు, గంగాధర్ వడ్లమన్నాటిగారు వేదికపై ఆసీనులయ్యాక సభ కార్యక్రమాలు మొదలయ్యాయి.






ముందుగా తమ స్వాగతోపన్యాసంలో హాస్యానందం సంపాదకులు శ్రీ రాముగారు మాట్లాడుతూ– “ఈ 200వ సంచిక దాక ప్రయాణంలో తనకు తోడుగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేసారు. పత్రిక ఇలా 200 సంచికలు పూర్తి చేసుకోవడం సంతోషమనీ, డబ్బు మాత్రమే ఉంటే పత్రిక నడపలేమనీ, విలువలూ, నిబద్ధతా, క్రమశిక్షణా, అందరి సహకారంతో మాత్రమే ఇలాంటి విజయం సాధ్యపడగలద”ని అన్నారు.

హాస్యానందం 200 వ సంచికని ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ మోపిదేవి విజయగోపాల్‌గారు ఆవిష్కరించారు.

ప్రముఖ కార్టూనిస్టు, రచయిత శ్రీ భువనేశ్వరరావుగారి 'ఫన్‌గా భువన్' అనే ఫుల్‌పేజీ కార్టూన్ల పుస్తకాన్ని ప్రముఖ సినీ నటులు శ్రీ ప్రసన్నబాబుగారు ఆవిష్కరించారు.

శ్రీకనపర్తి చిట్టిబాబు(యస్.బి.ఐ)గారు నిర్వహించిన కార్టూన్ పోటీల విజేతలకు బహుమతి అందజేసారు.

అనంతరం పత్రికకు మొదటినుండీ చేయూత అందించిన ఉత్తరాంధ్ర రచయితలకూ,కార్టూనిష్టులకు ఆత్మీయ పూర్వకంగా చిరు సత్కారం చేసి, వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.

ప్రముఖ చిత్రకారులు శ్రీబాలిగారు మాట్లాడుతూ–“కరోనాలో సైతం పత్రిక ఆగలేదని, ఇది గొప్ప విషయం.” అన్నారు.

శ్రీభువన్ గారు–“హాస్యానందంతో తన అనుబంధ 18 యేళ్ళుగా కొనసాగుతుందనీ... హాస్యానందంలో తను ఎన్నో పోటీలు నిర్వహించానని, తన పుస్తకం ఈ సభలో విడుదల కావడం సంతోషం కలిగించింద”ని అన్నారు.

శ్రీరామశర్మగారు మాట్లాడుతూ– “ఈ విజయం అందరికీ సాధ్యం కానిదనీ, దీని వెనుక సంపాదకుల కృషి, శ్రమ ఎంతో ఉందనీ...” అభిప్రాయపడ్డారు.

శ్రీకోనెగారు మాట్లాడుతూ– “పత్రిక ఎందరో కార్టూనిష్టులని రచయితలని తయారు చేసిందనీ” కొనియాడారు.

శ్రీశేఖర్ గారు మాట్లాడుతూ–“ఇది కార్టూ'నిష్టు'ల పత్రిక అనీ, కార్టూన్‌ని ఎంతో గౌరవించి సముచిత స్థానం కల్పించడం ఆయనికి సంతోషం కలిగించింద”ని తెలిపారు.

తరువాత శ్రీగంగాధర్ వడ్లమన్నాటిగారు మాట్లాడుతూ– “రెండు వందల సంచికలలో, నూట ఇరవై ఐదు హాస్యకథలు పత్రికలో ప్రచురింపబడటం అదృష్టంగా బావిస్తున్నాన”ని అన్నారు.

రచయిత శ్రీ ప్రభంజనంగారు 'హాస్యానందాన్ని, ఫన్‌గా భువన్' పుస్తకాలని అన్వయిస్తూ చేసిన ప్రసంగం అందర్నీ అలరించింది.

ఎడిటర్‌గారి శ్రీమతి భవాని గారు చేసిన వందన సమర్పణ సభలో కొసమెరుపుగా మెరిసింది. “హాస్య పత్రికని సీరియస్‌గా నడుపుతున్న రాముగారికీ, సహకరిస్తున్న అందరికీ పేరు పేరున అభినందనలు.” అని చమత్కరించారు.

సభానంతరం అందరూ విందు ఆరగించి, ఒక మంచి సభలో పాల్గొన్న అనుభూతితో... హాస్యానందంతో వెనుతిరిగారు.

**–కాశీవిశ్వనాథ్**














సీరియల్

# లక్కీ ఖేలో

**జి. రవికిరణ్**

**"వావ్! థాంక్యూ!! అందుకే నువ్వంటే నాకిష్టం. ఒకే బై. మళ్ళీ చేస్తా!" అంది.**

**"అందుకే మగాళ్ళకు బీపీ తొందరగా వచ్చేది!"**

**"అదేంటి!?" మళ్లీ ఆశ్చర్యంగా.**

**"మీరిలా ఫోన్ చేస్తారు. ఏవో మాట్లాడుతారు. మా బ్లడ్ సర్క్యులేషన్ ఒక్కసారిగా సునామీలా పెరిగిపోతుంది. మీరు మాత్రం బై చెప్పేస్తారు. పొంగిపోయిన రక్తం ఎటుపోవాలో తెలియక కొట్టుకుని బాడీని షేక్ చేసేస్తుంది. అదే బీపీ మరి..." అన్నాడు మహేష్.**

**"యూ నాటీ" అంటూ ఫోన్ పెట్టేసింది.**

**ఇంతకు ముందు...** మహేష్, కిషోర్ ఇద్దరు స్నేహితులు. ఒకే ఆఫీసు, ఒకే ఇల్లు. కానీ ఇద్దరి మనస్తత్వాలు వేరు వేరు. మహేష్ చాలా స్పీడు. కిషోర్ నెమ్మదస్తుడు, భయస్తుడు కూడా! ఆఫీసులో బాసు పి.ఎ. అంటే ఇష్టం కానీ చెప్ప లేదు. కలల్లో ఆమెతో విహరిస్తుండం, కబుర్లు చెప్పడం లాంటివి చేస్తుంటాడు. మహేష్ అలా కాదు. రోజుకో అమ్మాయితో షికార్లు, కాలక్షేపలు చేస్తుంటాడు. ఒకమ్మాయి నుండి ఫోన్ వస్తుంది... **తర్వాత...**

'ఈ సమ్మర్‌కి ఓ పిట్ట దొరికినట్లే' అనుకున్నాడు మహేష్.

"ఏంట్రా మళ్లీ కొత్త లాగిన్ చేస్తున్నావా?" అడిగాడు కిషోర్ కోపంగా.

"అవునురా....మదాలస. మంచి ఫిగర్. పైగా రిచ్. కొద్దిగా సోదెక్కువ గాని కటౌట్ మాత్రం అదిరిపోద్దిరా... అయినా నీకెంత చెప్పినా ఉపయోగం ఏముందిగాని, పని చూసుకో!" అన్నాడు మహేష్.

"అంతేలేరా....ఉండటానికి నా ఫ్లాట్. తిరగడానికి ఒకళ్ళు. తింటానికి ఒకళ్ళు. కానీ కానీ...." అన్నాడు కిషోర్.

"అరేయ్! లైఫ్ ఎంజాయ్ చేయాలిరా... నువ్వు, నేను ఒకే కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాం. ఒకే ఊరు వాళ్ళం. నీకూ నాకూ ఒకటే జీతం. కాని నువ్వింకా ఆర్కుట్‌లోనే ఉన్నావు. నేను వాట్సప్ దాటి హైక్‌లోకి కూడా అడుగు పెట్టేస్తున్నా!" అన్నాడు మహేష్.

"ఎంజాయ్ చేస్తే చెయ్! కాని అమ్మాయిల లైఫ్‌తో ఆడుకోకురా!" అన్నాడు కిషోర్.

"అరేయ్! వాళ్ళే నా లైఫ్‌తో ఆడుకుంటున్నార్రా! వాళ్ళకి నిజాలు తెలియదనుకుంటున్నావా? నాలాగే వాళ్ళు ఎంజాయ్ చేస్తున్నారు. గాడ్ క్రియేషన్స్‌లో డిఫరెన్స్ చూపించాడు గాని, బ్రెయిన్‌లో తేడా లేదురోయ్!..." అన్నాడు మహేష్.

వీడు మారడన్నట్లు తల ఊపుతూ కిషోర్ రెడీ అయిపోయాడు.

ఇద్దరూ కలిసి ఫ్లాట్‌కు తాళం వేసి బయటకు వచ్చారు.

బైక్ తీయగానే మహేష్ ఫోన్ మోగింది.

ఫోన్ మాట్లాడి– "అరేయ్! ఇప్పుడే వస్తా. నువ్వు షేరింగ్ ఆటో ఎక్కి సైబర్ టవర్ కొచ్చేయ్. అక్కడ నేను పికప్ చేసుకుంటా!" అంటూ వెళ్లిపోయాడు.

నిట్టూరుస్తూ నడుస్తూ బయలుదేరాడు కిషోర్.

నీట్‌గానే డ్రెస్ వేసుకున్నాడు. గాగుల్స్ తీసి పెట్టాడు.

రోడ్డు మీద ఒక్కసారే మెరుపు మెరిసినట్లు అనిపించింది కిషోర్‌కి.

వైట్‌డ్రస్‌లో ఓ అమ్మాయి వస్తోంది. కాలేజీ అమ్మాయిలా వుంది. అందం అదరహో అనిపించింది. రోడ్డు క్రాస్ చేస్తోంది. నేరుగా కిషోర్ వైపు అడుగులు వేస్తోంది.

మనోడి గుండె లయ తప్పింది.

"హమ్మయ్య! ఈ మహేష్‌గాడు లేడు... లేదంటే మనకీ అదృష్టం వుండేది కాదు" అనుకున్నాడు. అమ్మాయి దగ్గరకొచ్చేసింది.

"అంకుల్! ఎంఎంటీఎస్ స్టేషన్‌కెళ్ళాలంటే ఎటువైపు?" అడిగిందా అమ్మాయి.

ఈసారి నిజంగానే మనోడికి గుండె లయ తప్పింది. అది కూడా గుండెపోటు వచ్చేటంత. అంకుల్ అనే పిలుపుతో మనోడికి తల తీసేసినట్లయింది. అయినా తమాయించుకుని–

"ఆ రైట్ సైడు వెళ్ళండి" అని చూపించాడు.

"థాంక్యూ అంకుల్!..." అంటూ వెళ్లిపోయిందా అమ్మాయి.

మళ్ళీ గుండె పట్టుకున్నాడు కిషోర్.

షేరింగ్ ఆటో ఎక్కి సైబర్ టవర్స్ దగ్గర దిగాడు.

అక్కడ అప్పటికే మహేష్ ఉన్నాడు.

ఇద్దరూ కలిసి ఆఫీసుకెళ్లారు.

మహేష్‌ని చూడగానే రిసెప్షనిస్ట్– "హాయ్!" అంటూ చూపులతోనే తినేసింది.

కిషోర్‌ని చూసి– "హాయ్!" అంటూ ముక్తసరిగా చెప్పింది.

రెస్పాన్స్‌లో ఆ తేడా చూసి కిషోర్ మొహం మాడ్చుకున్నాడు.

కిషోర్ సిస్టమ్ ఆన్ చేసి కూర్చున్నాడు.

ఇంతలో ఇంటర్‌కమ్ మోగింది.

"కిషోర్ కమ్‌వన్స్" అన్నాడు ప్రాజెక్ట్ మేనేజర్ ప్రసాద్.

"ఓకే" అని లేచి వెళ్లాడు.

ప్రసాద్ కేబిన్‌లోకి వెళుతుండగా సడన్‌గా ఎండీ పిఏ అడ్డమొచ్చింది. అదే కిషోర్‌ని కలలో కవ్వించిన సుందరి.

ఆమెను చూడగానే కిషోర్ సిగ్గుపడ్డాడు.

ఆమె మాత్రం యమా సీరియస్‌గా చూసింది.

"కాస్త చూసుకుని నడువు" అని 'యూజ్‌లెస్ ఫెలో' అని గొణుక్కుంటూ వెళ్లింది.

పాపం కిషోర్ మొహం అవమానంతో కందిపోయింది. ప్రసాద్ కేబిన్‌లోకి విసురుగా అడుగుపెట్టాడు.

"యా.....కమాన్ కిషోర్. ఏంటీ రంజని ఏమంటోంది? జాగ్రత్త. అదసలే పొటాషియం సైనేడ్. టచ్ చేసావంటే చాలు మటాషే!!" అన్నాడు ప్రసాద్.

అవేమీ పట్టించుకునే స్టేజ్‌లో కిషోర్ లేడు.

"సార్!" పనేంటన్నట్టుగా విసుగ్గా చూసాడు కిషోర్.



"మండే, నేను, మా ఆవిడ కజిన్ మేరేజ్‌కి వెళ్లాలని చెప్పాగదా. కాని ఆ డెన్మార్క్ కస్టమర్ ప్రాజెక్ట్ రిపోర్ట్ కంప్లీట్ కాలేదు. అది చేయాలి. నువ్వయితేనే చేయగలవు. ఎవరికన్నా ఇస్తే మళ్లీ ప్రాబ్లెమ్స్..." అన్నాడు ప్రసాద్.

"అదేంటి సార్! ఇవాళ ఫ్రైడే కదా? మీరు వెళ్లేది మండే. ఇంకా టైముందిగా?" సందేహంగా అన్నాడు కిషోర్.

ఒక నవ్వు నవ్వాడు ప్రసాద్.

"కమాన్ మ్యాన్! వీకెండ్ కదా!! ఆ బిజీ ఉంటుందిగా. ఓకే!..." అని కిషోర్ మొహంలోకి చూసాడు.

ఇంతలో ప్రసాద్ ఫోన్ మోగింది.

అటు నుంచి వాళ్ళావిడ.

"ఆ సరూ...ప్రాజెక్ట్ రిపోర్ట్ వర్క్ ఉంది. సాటర్‌డే, సన్‌డే కూడా ఆఫీసుకి వస్తేనే అది కంప్లీట్ అవుతుంది. మనం మండే మార్నింగ్ బయల్దేరి వెళదాం. ఓకేనా...బై స్వీట్‌హార్ట్" అని పెట్టేసాడు.


కిషోర్ షాకయ్యాడు.

"సార్!" అని ఏదో అడగబోయాడు.

ఇంతలో ప్రసాద్ ఫోన్ మళ్లీ మోగింది.

"హాయ్! ఎస్!! ఎవ్విరిథింగ్ ఫిక్స్‌డ్. రేపు మార్నింగ్ ఎనిమిదికల్లా రెడీగా ఉండు. సన్‌డే కూడా అక్కడే మరి..." అంటూ గోముగా నవ్వాడు.

"ఆ అరేంజ్‌మెంట్స్ అన్నీ నేను చూసుకుంటాగా. బై డార్లింగ్!" అని పెట్టేసాడు.




"ఏంటయ్యా! అలా చూస్తున్నావు. తప్పదు మరి. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు చెప్పు. ఊఁ..." అంటూ ఓ రొమాంటిక్ ఎక్స్‌ప్రెషన్ ఇచ్చాడు... "ఆ రిపోర్టు నేను ట్యూస్‌డే వచ్చేసరికి రెడీ చేసేయ్! ఓకే!!" అన్నాడు.

కిషోర్ కోపంగా బైటికి వచ్చేసాడు.

'ఛీ దీనమ్మ జీవితం...' అనుకుంటూ గొణుక్కుంటున్నాడు.

ఇంతలో మహేష్ వచ్చాడు.

"ఏంట్రా! బాస్ ఏదో పని చెప్పినట్లున్నాడు?" అన్నాడు.

"ఆఁ! వాడు చేయాల్సిన వర్క్ నా మీద పడేసాడు. వాడేమో వీకెండ్ డార్లింగ్‌తో ఆ తర్వాత పెళ్లాంతో ఏదో పెళ్లికి వెళతాడంట. వాళ్లావిడతోనేమో వీకెండ్ కూడా వర్క్ చేస్తున్నట్లు బిల్డప్!" అంటూ కోపంగా చెప్పాడు కిషోర్.

పకపకా నవ్వాడు మహేష్.

"అరేయ్ ఎంజాయ్ చేసేవాడిని చెయ్యనివ్వరా! ఎవడో ఒకడు పని చేయాలి కదరా. అందరూ రొమాన్స్‌లో మునిగిపోతే ప్రపంచం ఆగిపోద్ది. అందుకే నీలాంటోడు ఎవడో ఒకడు ఆ ప్రపంచాన్ని ముందుకు నడిపించాలిగా!" అంటూ వెళ్లిపోయాడు.

కిషోర్ కోపంగా చూసాడు.

✦✦✦

మహేష్ వాడి కొత్త గర్ల్‌ఫ్రెండ్‌తో వెళ్లిపోయాడు.

కిషోర్ ఆఫీసుకు రెడీ అయి వెళ్లాడు. ప్రాజెక్ట్ రిపోర్ట్ చేసుకుంటూ కూర్చున్నాడు. లంచ్ టైమ్ అయ్యేసరికి బోర్ కొట్టింది.

ఈ రోజు బయటే లంచ్ చేద్దామని బయలుదేరాడు.


రెస్టారెంట్‌లోకి వెళ్లాడు.

ఒకటే టేబుల్ ఖాళీగా ఉంది. మంచి ఆకలిగా ఉంది. ఈ రోజు చికెన్ బిర్యానీ తిందామనుకున్నాడు.

"వన్ ఫ్రైడ్ పీస్ చికెన్ బిర్యానీ అండ్ వన్ కోక్!" అని ఆర్డరిచ్చాడు.

చుట్టూ అందరినీ చూస్తున్నాడు.

ఒకడు చికెన్ లెగ్‌పీస్ పట్టుకుని తెగ పీకుతున్నాడు. అది కూడా చేతిలో లెగ్‌పీస్ పట్టుకుని



దాన్ని కదపకుండా నోటిని దాని చుట్టూ తిప్పుతూ భయంకరంగా తింటున్నాడు.

సడన్‌గా లెగ్‌పీస్ తినేవాడు తినటం మానేసాడు. అలా నోరు తెరిచి కిషోర్ వంక చూస్తున్నాడు.

అందరూ మాట్లాడటం మానేసి కిషోర్ వైపే చూస్తు న్నారు. ఏంటిలా చూస్తున్నారని కిషోర్ ఆశ్చర్యపోయాడు. ఇంతలో "ఎంతమంది మేడమ్?" అడిగాడు స్టివర్ట్.

''సింగిల్!'' అంటూ తియ్యటి స్వరం వినపడింది.

"సారీ...ఖాళీ లేదు. అక్కడ కూర్చుంటారా?" అడిగాడు స్టివర్ట్.


"ఓకే!" అంటూ వచ్చి కిషోర్ ఎదురుగా కూర్చుంది ఆ అమ్మాయి.

ఆ అమ్మాయి వంక చూసిన కిషోర్ ఫ్యూజ్ ఎగిరి పోయింది. ఎంత అందంగా ఉంది అనుకున్నాడు. మంచి కలర్. సంప్రదాయకంగా అనిపించింది. చుట్టూ ఉన్న కుర్రాళ్ళంతా కిషోర్ వైపు అసూయగా చూస్తున్నారు. లెగ్‌పీస్ తినేవాడైతే మరింత కోపంగా కొరుకుతున్నాడు. కిషోర్ మాత్రం తెగ ఇబ్బంది పడిపోతున్నాడు.

"ఎక్స్‌క్యూజ్‌మీ హలో మీకేమీ ఇబ్బంది లేదుగా?" అడిగిందా అమ్మాయి.

"నో! నో!! నాట్ ఎట్ ఆల్!!" అన్నాడు కిషోర్.

ఇంతలో కిషోర్ బిర్యానీ వచ్చింది. అమ్మా




యిని చూస్తే పద్ధతిగా ఉంది... వెజిటేరి యన్‌లా ఉంది... ఇప్పుడా అమ్మాయి ముందు ఈ చికెన్ బిర్యానీ ఎలా తినాలి? ఇబ్బందిగా కదిలాడు.

ఆ అమ్మాయి ఆర్డర్ ఇచ్చింది.

కిషోర్ మాత్రం తినలేక, ఆగలేక ఉల్లిపాయ ముక్కలు తింటూ కూర్చున్నాడు.

ఇంతలో ఆ అమ్మాయి ఆర్డర్ వచ్చింది.

తందూరి చికెన్ తెచ్చి ఆ అమ్మాయి ముందు పెట్టాడు.

శుభ్రంగా ఆ తందూరి చికెన్ ఎంజాయ్ చేస్తూ తినటం మొదలెట్టింది ఆ అమ్మాయి.

అది చూసి కిషోర్ అవాక్కయ్యాడు. తేరుకుని బిర్యానీ తినటం మొదలెట్టాడు.

"మేడమ్! బిర్యానీ తెమ్మంటారా?" అడిగాడు బేరర్.

"తెచ్చేయ్యండి!" మర్యాదగా చెప్పిందా అమ్మాయి.

కిషోర్ బిర్యానీ తినటం మానేసి ఆ అమ్మా యినే చూస్తూండిపోయాడు.

అది చూసి బేరర్‌కి మండిపోయింది. మరి వాడు కూడా అమ్మాయినే చూస్తున్నాడు.

"సార్ బిల్ తెమ్మంటారా?" అడిగాడు.

'ఇంకా తింటుంటే వీడు బిల్ అంటాడు' అనుకుంటూ కోపంగా చూసాడు కిషోర్.

"ఓకే ఓకే" అంటూ వాడు వెళ్లిపోయాడు.

కిషోర్ బిర్యానీ తినేలోపు ఆ అమ్మాయి అన్నీ కంప్లీట్ చేసేసి కోక్ తాగుతోంది.

వాచ్ చూసుకుని కోక్ స్పీడుగా తాగటం మొదలెట్టింది. స్ట్రాను గట్టిగా పీలుస్తూ కళ్ళు పెద్దవిగా చేసింది.


కిషోర్‌కి నవ్వొచ్చింది. చిరునవ్వు నవ్వాడు.

ఆ అమ్మాయి కూడా నవ్వింది.

"బిల్ తీసుకురండి" అని చెప్పింది. బిల్ కట్టేసి లేచింది.

కిషోర్ "బిల్ తీసుకురా" బేరర్‌కు చెప్పాడు.

ఇంకా బిర్యానీ పూర్తి కాలేదు. అప్పుడే బిల్ ఏంటన్నట్టు చూసాడు బేరర్. నీకెందుకురా అన్నట్లు చూసాడు కిషోర్. వాడికి విషయం అర్థమైంది. కావాలనే రెండు నిముషాలు లేటుగా తెచ్చాడు. కిషోర్ హడావిడిగా బిల్ కట్టి బయటపడ్డాడు. **(సశేషం)**






## హాస్యానందం సౌజన్యంతో

# శ్రీమతి గోవిందరాజు సీతాదేవి స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు



**మా** తల్లిగారైన గోవిందరాజు సీతాదేవిగారి పేరు మీద వివిధ సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తుంటాము. ఆమె ప్రముఖ రచయిత్రి కావడంతో నవల, కథాసంపుటి, కవితా సంపుటిలకి అవార్డ్సు ఇవ్వడంతో పాటు, బాపుగారిని అభిమానించే మా తల్లిగారిపేరు మీద కార్టూనిస్ట్సుకి బహుమతులు ఇవ్వాలని తలపెట్టి, ఈ కార్యక్రమం హాస్యానందం ద్వారా చేయాలని సంకల్పించాము.

ఈ పోటీలలో పాల్గొన్న కార్టూనిస్టులకు అభినందనలు.


విజేతలకు శుభాకాంక్షలు.

మార్చి 6న విజేతలకు బహుమతులు అందజేస్తాము. పోటీలకు వచ్చిన కార్టూన్స్ ప్రదర్శన, ఇంకా పాల్గొన్న ప్రతివారికీ జ్ఞాపికలు ఇస్తాము.


ఆరోగ్యకరమైన హాస్యం, పెంచి పోషించే దిశగా మరిన్ని గొప్ప కార్టూన్స్ రావాలని కోరుకుంటూ...

**-గోవిందరాజు సుభద్రా దేవి,**
**నెల్లూరు**


**మొదటి బహుమతి రూ.1,500/-లు గెలుపొందిన కార్టూన్**






**రెండవ బహుమతి రూ.1,000/-లు గెలుపొందిన కార్టూన్**




**5 ప్రత్యేక బహుమతులు పొందిన కార్టూన్లు. ఒకో కార్టూన్‌కి రూ.500/-లు నగదు బహుమతి**











# ఆహ్వానము

**బహుమతి ప్రదాన సభ**

శ్రీమతి గోవిందరాజు సీతాదేవి స్మారక కార్టూన్ పోటీల్లో గెలుపొందిన కార్టూనిస్టులకి బహుమతి ప్రదానోత్సవం నెల్లూరులో జరుతుంది. అందరూ ఆహ్వానితులే!

తేదీ:
**మార్చి 6, శనివారం,**

సమయం:
**ఉదయం 10 గంటలకు**

వేదిక :
**టౌన్ హాల్, నెల్లూరు.**

**నలుపు తెలుపు సినిమాలు ఆస్వాదించిన వారికి రాజబాబు గురించీ, ఛాయాదేవి గురించీ వివరించి చెప్పనక్కర్లేదు. ఇప్పుడు ఇంతటి రంగుల ప్రపంచం విస్తరించాక కూడా వాళ్ళిద్దరూ జంట కట్టి... కాపురం పెట్టి ఉంటే ఎలా ఉంటుందో ఎవరూ ఊహించలేరు.**

పిట్టమనిషి రాజబాబును గయ్యాళి ఛాయాదేవి తన చిటికెనవేలు చివర ఆడిస్తుంది. అతడిలో ఉండిన ఆత్మస్థైర్యం అనేది మొత్తం పీకి పారేసింది ఆమె. అతడిని బజారుకు వెళ్ళి నవనవలాడే వంకాయలో, లేలేత బెండకాయలో తీసుకురమ్మంటుంది ఛాయాదేవి. అతడి దురదృష్టమో ఏమిటో ఆ పూట బజారులో ఆమె కోరిన కూరగాయలు కనిపించవు. చచ్చువీ పుచ్చువీ ముదురువీ తప్ప.

# మహా 'బలి'



**మేడా మస్తాన్ రెడ్డి- 9441344365**

ఆ మాటే చెబుతాడు రాజబాబు.

రాజబాబును కట్టుకోవడంవల్లనే ఇన్ని అనర్థాలంటూ ఆమె వాపోతుంది. బజారుకు భర్తను పంపేటప్పుడే ఆమె నిర్ణయించేసుకుంటుంది అర్భకుడు తను చెప్పినవి తీసుకు రాలేడని. అయితే ఆ సంగతి భర్తకు చెప్పదు. భర్త పడే ఆపసోపాలు చూడడం ఆమెకు సరదా.

అదిగో... అక్కడే ఛాయాదేవి ముందస్తు గ్రహింపును ఎవరైనాసరే మెచ్చుకోవలసిందే! తన భర్తను ఒక్కరోజు గనక గదమాయించకుండా వదిలేస్తే అతడు మట్టికొట్టుకుపోడూ!

అచ్చంగా అటువంటి నేపథ్యంలోనే రాజబాబుకు రోడ్డువార ఒక కోయదొర కనిపించాడు. అప్పటికే అతడి చుట్టూ ఈగలు దోమలు ముసిరి ఉన్నాయి.

వాటిని తోలుకుంటూ రాజబాబు కోసమే వేచి ఉన్నట్టు అతగాడు కాచుకు కూర్చున్నాడు.

"నాయనా!... నీకు జీవితంలో సుఖం లేకుండాపోయింది సుమా!" అన్నాడు కోయదొర తన కోరమీసం కొనగోటితో మీటుతూ.

కోయదొరే ఎందుకు? రాజబాబును చూసిన ఎవడైనా ఈ మాటే చెబుతాడు.

అయస్కాంతం వైపు ఇనుపముక్క ఆకర్షింపబడినట్టు ఆ కోయదొరకు అతుక్కుపోయాడు రాజబాబు.

"అయితే నా జీవితం ఇక మారదంటారా దొరా?..." ఆర్తితో, అణకువగా అడిగాడు రాజబాబు.

"ఎందుకు మారదూ! నీకు పౌర సన్మానం జరిగేవరకూ ఇదే పరిస్థితి."

"నాకు పౌర సన్మానమా? నేనేం ఉద్ధరించానని?"

"ఎవరికీ అపకారం చేయవు. చీమకు కూడా హాని చేయకుండా జాగ్రత్తగా నడుస్తావు. అది చాలదూ!"

కోయదొర పొగడ్తను కొట్టేయబోయాడు రాజబాబు. అయితే అప్పటికే అక్కడకు ఉద్దండపిండాల్లాంటి అయిదుగురు వ్యక్తులు చేరుకున్నారు. వాళ్ళు రాజబాబుకు అటూ ఇటూ సర్దుకున్నారు.

"వీరికి పౌర సన్మానం మేము చేస్తాం..." అన్నారు వాళ్ళు.

ఈసారి రాజబాబుకు నిజంగా మతిపోయింది.

నోట్లో తడి ఆరిపోయింది. ఏమిటిది? కలా, నిజమా? కోయదొర ఇలా అనడం... అలా సన్మానకర్తలు ప్రత్యక్షమవడం ప్రపంచంలోని ఎనిమిదో వింత కాదా?


"అవును. వింతే!" అన్నాడు కోయదొర అతడి మనసును పసిగట్టి.

రాజబాబును ఉద్దండపిండాల బృందం ఖరీదైన కాఫీ కేఫ్‌కు తోసుకుపోయింది.

బంగారం మీద రుణ వాయిదా చెల్లించే నిమిత్తం ఛాయాదేవి అతడికి పదిహేను వందల రూపాయలు అందించి వుంది. ఆ డబ్బు నుండి అయిదు వందల రూపాయల మేర మసాలా దోసెలూ... బ్రూ కాఫీలూ... సిగరెట్ ప్యాకెట్లూ... కిళ్ళీలుగా ఫిరాయింపు కాబడ్డాయి.

"సన్మానానికి అన్నీ సిద్ధం చేస్తున్నాము. పెళ్ళిళ్ళ సీజన్ కావడంతో ఒక్క ఫంక్షన్ హాల్ కూడా దొరకడంలేదు" అన్నాడు ఒక ఉద్దండపిండం.

"పోనీ, నేను ప్రయత్నించనా?" అడిగాడు రాజబాబు.



తనకు పౌర సన్మానం జరిగితే ఆనాటి నుండి తన జీవితమే మారిపోతుంది. ఇక తన భార్య ఒక లెక్కా. ఆ తర్వాత తాను పిల్లి అయితే ఆమె ఎలకే.

రాజబాబుకు ఫంక్షన్ హాల్ సులువుగానే దొరికింది.

అలా దొరికినందుకు అతడికి గర్వం కూడా కలిగింది.

"ఇంకేం.... మనకోసం అట్టే పెట్టమనండి" అన్నాడు మరో ఉద్దండపిండం.

"కానీ మూడు గంటలకు మూడు వేలట. సిబ్బంది బేటాలు, అదనపు కుర్చీలు, కరెంటు చార్జీలు మరో వెయ్యి. మొత్తం నాలుగు వేల రూపాయలు..." గుటకలు మింగాడు భావి సన్మానగ్రహీత.

ఫంక్షన్ హాల్ అద్దె గురించి వాళ్ళు పెదవి కదపడంలేదు. తాను మాత్రం ఎక్కడ నుండి తీసుకురావాలి? అతడికి తరుణోపాయం వాళ్ళే సూచించారు. అయిదువేల రూపాయలు బ్యాంకుకు చెల్లిస్తే కుదువ పెట్టిన బంగారం బయట పడుతుంది. దానికి తిరిగి తాకట్టు పెడితే మరింత ఎక్కువ సొమ్ము వస్తుంది కదా!

"మా ఆవిడ నన్ను పచ్చి మిరప కాయ చీరినట్టు చీరి పారేస్తుంది."

"పౌర సన్మానం జరిగితే నిన్ను తన భుజాలకెత్తుకుంటుంది" భరోసా ఇచ్చాడు మూడో ఉద్దండపిండం. మిగతావాళ్ళు వంత పాడారు.

రాజబాబు వింతగా చూసాడు.

బయటపడినట్టే పడి బంగారం తిరిగి లోపలకు వెళ్ళిపోయింది. ఈసారి బ్యాంకులోనికి కాదు... ఉద్దండపిండాల్లో ఒకడు రుణప్రదాతగా అవతరించాడు. అయితేనేం, రాజబాబుకి ఉపశమనం కలిగింది.

హాలు బాడుగ, శాలువాలు, పుష్పగుచ్ఛాలు, ఆహ్వానపత్రాలూ, స్వల్పాహార వితరణ, సన్మాన పత్రం, జ్ఞాపిక, సన్మానకర్తలకు కొత్త బట్టలూ, అతిథుల పిలుపులకు అద్దె కార్లూ, కోరిన మందు, కోడి పలావులు – ఒకటేమిటి? అన్నీ సమకూరాయి.

రాజబాబు సొమ్ము స్వాహా అయింది.

"నీకు పౌర సన్మానం చేసే అడ్డగాడిదలు అసలు ఎవరు?..." గద్దించింది ఛాయాదేవి.

ఎవరని చెబుతాడు అతడు. కొంతమంది "పెద్దమనుషులు" అని తప్పించుకున్నాడు. రాజబాబుని వాళ్ళు కలవడమే తప్ప వాళ్ళ ఇంటి గుట్లు, ఆనుపానులు రాజబాబుకి తెలిసింది లేదు. సంఘటనలు అలా అలా జరిగిపోయాయి. అంతే!


"ఏం సాధించావని?"

గుటకలు మింగి బిత్తరచూపులు చూసాడు రాజబాబు.

సన్మానం చేసే రోజు రానే వచ్చింది. హాలు సింహద్వారం ముందు 'సన్మానం' ఫ్లెక్సీ పక్కన రాజబాబు, ఛాయాదేవి మాత్రమే ఉన్నారు. అయిదుగురు ఉద్దండపిండాల జాడా అక్కడే కాదు, ఆ చుట్టుపక్కల ఎక్కడా లేదు.

"ఒక్క గంటలో నా బంగారం నాకు అందించలేకపోయావో నేను చేసే సన్మానం నీకు బాగా తెలుసు" కొంగు బిగించి, కనుగుడ్లు పెద్దవి చేసి ఉరుమింది ఛాయాదేవి.

రాజబాబు పరిస్థితి మనమే ఊహించేసుకుందాం!



# హాస్యానందం సౌజన్యంతో
# శ్రీ గుదిబండి వెంకట రెడ్డి నిర్వహించిన కార్టూన్ పోటీ ఫలితాలు



**2002** లో స్థాపించిన **జి.వి.ఆర్. కల్చరల్ ఫౌండేషన్** సంస్థ ఇప్పటిదాక ఎన్నో సాంస్కృతిక, సాహితీ కార్యక్రమా లను నిర్వహించింది.

డాక్టర్ కె.వి.రమణాచారి గారి స్ఫూర్తితో ఈ కార్యక్రమాలు నిర్వహి స్తున్నాం.

ప్రతియేట 'ఆప్తమిత్ర' పథకం కింద అర్హులైన పేద విద్యార్థులకు పారితోషి కాలు ఇస్తున్నాం. అలాగే టీవీ నటీ నటులకు, యాంకర్లుకు ప్రతి సంవ త్సరం ప్రోత్సాహక అవార్డులు అంద జేస్తున్నాం.

అలాగే ప్రతి యేటా ఒక కవితా సంకలనం విడుదల చేస్తుంటాం. మరియు ఎవరైనా కవితా సంకలనం ప్రచురించాలన్నా ఆర్థిక సహాయం కూడా చేస్తాం.

ఈ యేడాది కార్టూనిస్టులను ప్రోత్సా హించాలనే ఉద్దేశంతో హాస్యానందంతో కలిసి ఈ పోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ పోటీలకు వచ్చిన స్పందన చాలా బాగుంది. ఇక నుండి ప్రతి సంవత్సరం కార్టూను పోటీలు నిర్వహించాలని నిర్ణయించుకున్నాం!


ఈ పోటీలో పాల్గొన్న కార్టూనిస్టు లకు అభినందనలు, బహుమతులు పొందిన వారికి శుభాకాంక్షలు.

న్యాయనిర్ణేతగా వ్యవహరించిన శ్రీ బ్నింగారికి కృతజ్ఞతలు.


**-గుదిబండి వెంకటరెడ్డి.**

న్యాయ నిర్ణేత- శ్రీ బ్నిం


**మొదటి బహుమతి రూ.1,500/-లు గెలుపొందిన కార్టూన్**






**రెండవ బహుమతి రూ.1,000/-లు గెలుపొందిన కార్టూన్**




**5 ప్రత్యేక బహుమతులు పొందిన కార్టూన్లు. ఒకో కార్టూన్‌కి రూ.500/-లు నగదు బహుమతి**







# ఆహ్వానము

**కార్టూన్ పోటీలో గెలుపొందిన విజేతలకు**
**బహుమతి ప్రదానోత్సవ సభ &**
**'కుటుంబం' కవితా సంకలనం విడుదల**

తేది: 18-03-2021. ఉదయం10గంటలకు

వేదిక: శ్రీకె.వి.రమణాచారిగారి క్యాంపుకార్యాలయం, ఎ.సి.గార్డ్స్, ఇన్‌కం టాక్స్ టవర్ దగ్గర, మసాబ్‌టాంక్, హైదరాబాద్.

**ముఖ్య అతిథి:**

**డాక్టర్ కె.వి.రమణాచారి** ఐ.ఎ.ఎస్ (రి)
తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు

**సభాధ్యక్షులు:**

**డా॥ చిల్లా రాజశేఖర రెడ్డి,** కళా పోషకులు

**విశిష్ట అతిథి:**

**శ్రీ లంక లక్ష్మీనారాయణ,**
O.S.D, న్యాయశాఖ, ఆం.ప్ర. ప్రభుత్వం

**గౌరవ అతిథి:**

**శ్రీ బ్నిం,** కవి, కార్టూనిస్ట్, న్యాయనిర్ణేత

**అతిథి సత్కారం:**

**శ్రీ పి.రాము,** ఎడిటర్ హాస్యానందం

**నగదు బహూకరణ:**

**శ్రీమతి మహియారాజ్,** సామాజిక సేవా కార్యకర్త

నిర్వహణ:
**గుదిబండి వెంకటరెడ్డి, చైర్మన్**
**జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్**

**'కథా కమామీషు' అనే వాట్సాప్ సమూహంలో జరుగుతున్న రోజుకో వింత పోకడ చూసి, అడ్మిన్ ఆనందరావ్ మనసు, మాడిన పకోడీలా పాడైపోయింది. చిత్రవిచిత్రాలు చూసి... అసహనం కూడా ఘనంగా పెరిగిపోయింది.**

విపులంగా చెప్పాలంటే... సమూహంలో అవీ ఇవీ అని కాకుండా, ఏవి పడితే అవి, ఎప్పుడుపడితే అప్పుడు అటు సమూహంలోనూ, ఇటు అతని వ్యక్తిగత ఖాతాకూ, పందాలు వేసుకున్నట్టు సందేశాలు పెడుతున్నారు కొందరు సభ్యులు.

దాంతో, అతనిలో కోపం పెచ్చు పెరిగింది. అది తాపీగా ఉండటానికి గాను ప్రస్తుతం బి.పి మాత్రలు మింగుతున్నాడు.


# అడ్మిన్ ఆనందరావ్

గంగాధర్ వడ్లమన్నాటి-9908445969

అతనిలో ఇలా సహనం నాశనం అవడానికి గాను, సమూహంలో చాలామంది కారకులే ఉన్నారు.

అందులో, కవి పిల్లబాబుది ప్రత్యేక పాత్ర. పొద్దు పొద్దున్నే, సూర్యుడు తూర్పున పొడిచాడు... నాలో కవి నిద్రలేచాడు. ఆకాశం నల్లబడితే చంద్రుడు తెల్లబడతాడు. మనిషి కష్టపడితే అందరి కళ్ళలో పడతాడు లాంటి బోలెడు కవితల్ని చక చకా వ్రాసేసి, గబ గబా సమూహంలోకి తోసేసేవాడు. కొత్త కవితలు రాయలేని రోజు... అతని పాత కవితల్లోని కొన్నింటిని ఏరి వరుసగా పెట్టేస్తాడు. అతనికి వివిధ సమూహాల్లో వచ్చే రోజు వారీ ప్రశంసా పత్రాలని పెట్టి, అందరి ఓపికనీ మట్టి కరిపించేవాడు. ఎవరైనా కవిత బావుంది అని పెట్టడమే మహాపాపం అన్నట్టు, మళ్ళీ కొన్ని కవితలని సమూహం మొహాన ఎడా పెడా కొట్టేవాడు. ఇలా, గాలికి చెక్కపొట్టులా, వెదురు తట్టలా ఇంత వేగంగా అతని కవితలు కొట్టుకు రావడం అందర్నీ ఆశ్చర్యంలో ముంచేది... అసహనంలోకి తోసేది.

అలాగే మరో కవి కొండబాబు, ఇది నా పదివేల కవిత, అందరూ తప్పక చదవండి అని సందేశం పెట్టగానే, అందరూ పొలోమని పూలగుత్తులూ, చప్పట్లూ, సూపర్ సింబళ్ళూ, థంబ్సప్‌లూ, స్మైలీలు తెగ పెట్టేసి, విచ్చల విడిగా అభినందనలు తెలియజేసారు.




అయితే, అడ్మిన్ ఆనందరావుకి నల్లపూసంత అనుమానం వచ్చి, "మీ 'కిలంపట్టిన మనసు' అనే కవిత ఏ పోటీలో పదివేలు గెలుచుకుందో చెప్పగలరా?" అడిగాడు.

"ఆనందం గారూ, నేను పదివేల బహుమతి వచ్చింది అని చెప్పలేదు. ఇది నా పదివేల కవిత అని మాత్రమే చెప్పాను. అంటే, దీనితో పదివేల కవితలు పూర్తయ్యాయన్నమాట. ఉదాహరణకు, నా ఈనాడు కవితలు అంటే... ఈ రోజు వ్రాసినవనే కానీ, అవి ఈనాడు పత్రికలో వచ్చినవని కాదు. మీకు అర్థం అయిందని అనుమానిస్తాను" చెప్పాడు కొండ బాబు.

దాంతో ఓ క్షణం ఫోను పక్కన పెట్టి... జుత్తుపీక్కోవాలని ప్రయత్నించాడు ఆనంద రావ్. కానీ కుదరలేదు, తనది బట్టతల అని గుర్తొచ్చి నాలుక్కరుచుకుని,అలాంటి వాడిని కోరి గోకినందుకు, తనకి తానే తొడపాశం పెట్టుకుని, చొక్కాతో కళ్ళు తుడుచుకున్నాడు.

ఇంకోసారి కుంచెబాబు వేసిన కార్టూన్ చూసి,"మీ గూర్ఖా కార్టూన్ చాలా బావుంది. గూర్ఖా అయ్యుండి ఆ అమ్మాయిని కాపాడ్డం బావుంది" చెప్పాడు ఆనందరావ్.

ఆ అభినందన చదివిన కుంచెబాబు... కుంపట్లో పడ్డ కందకంలా ఒక్కసారే చాలా అసహనంగా మండిపోయాడు.

"నోరుముయ్యి. అది గూర్ఖా కార్టూనూ కాదూ, అందులో ఉన్నది గూర్ఖా కాదు. అది పోలీస్ కార్టూన్! ఛీ!! ఛీ!!" అని లెఫ్ట్ అయి పోయాడు.

ఆనందరావ్ మరోసారి ఆ కార్టూన్‌ని తదేకంగా చూసి, వాళ్ళ బావమరిదికి పంపాడు. అతను చదివి,"సిపాయి కార్టూన్ బావుంది" అని పెట్టాక, "హమ్మయ్య ఇందులో నా దోషం ఏం లేదు." అనుకున్నాడు తేలిక పడుతూ.

కొందరు, సమూహంలో కవితలు పెట్టినా, కార్టూన్‌లు పెట్టినా, కథలు పెట్టినా, బాగుంది, చాలా బాగుంది, సూపర్, జంపర్ మీద బంపర్, అంటూ అన్నిటినీ ఒకేలా పొగిడేసే

వారు. దాంతో ఏ కథ చదివి చావాలో, ఏ కథ చదవకుండా ఉంటే బ్రతికి బట్టకడతామో తెలియని తికమకతో తనలో తానే తన్నుకు చచ్చేవాడు ఆనందరావ్.

అలానే, మంచోడు మంచోడు... అంటే మంచం కోడుతో నెత్తిమీద కొట్టినట్టు, వ్యాసకర్త అల్లంబాబు ఉండుండి ఓరోజు–

"ఈ విలువలూ, సంస్కృతీ, సంప్రదాయాలు, సత్తుబండలూ లేకుండా, ఆ క్షణం ఏదని పిస్తే అది ఆడవాళ్ళు విచ్చలవిడిగా చేసినప్పుడే మగాడికి సరిజోడిగా నిలబడగలరనేదే నా అభిప్రాయం... స్త్రీవాద రచయిత్రి అరసు కుమారిగారు కూడా ఇలాంటివే డొక్కలో గుద్దినంత బలంగా ఆవిడ కథల్లో చెప్పేవారు" అని ఉదహరిస్తూ వ్రాసి సమూహంలో పెట్టేసాడతను.

దాంతో, కొందరు గరం అయిపోయి, కారంగా అతన్ని నిలదీసారు.

మా ధర్మం తాలూకూ మనోభావాలు దెబ్బతిన్నాయి, అని ఓ రచయిత్రి ఏకంగా పోలీసులకి ఫిర్యాదు చేయడంతో, సమూహ అడ్మిన్ ఆనంద్‌రావు బెంబేలెత్తిపోయాడు.

అతన్ని అరెస్ట్ చేస్తామని వచ్చిన పోలీసులని చూసి, గజ గజా వణికిపోతూ, గడ్డం, చేతులు పట్టుకుని... "సారీ!సారీ!!" అని వారిని బ్రతిమాలితే, "ఈసారికి సరే సరి" అని వదిలి వెళ్ళిపోయారు.

ఇలా కాదని, పాత కథలని మన సమూహానికి పరిచయం చేస్తే ఇలాంటివి తగ్గుతాయని భావించిన ఆనందరావ్, అబ్బాయిరావ్ అనే రచయితకి పాత కథలని మన సమూహానికి పరిచయం చేయమని అడిగాడు.

అప్పటినుండి అబ్బాయ్‌రావ్ చెలరేగిపోయాడు. కామం ఆమెని కరిచింది... మోహ మృదంగం... బంచిక్ బంచిక్ రసయోగం... కనకారావ్ కాటేసాడు... బుస కొట్టిన కసి... అంటూ ఒట్టి మసాలా కథలని పెట్టడం ప్రారంభించాడు.

జీవహింస నవలతో పాపులర్ అయిన పాపారావ్–

"అబ్బాయిరావ్ పెట్టిన బూతు కథలు మంచివే... అలాంటివి నేను వయసులో ఉన్నప్పుడు మంచంకింద, తలగడకింద పెట్టుకుని చదివేవాడ్ని. అలాంటివి ఇప్పుడు నేరుగా మన సమూహంలో పెట్టి నన్ను ఓ రసానుభూతికి గురిచేస్తున్న గురువిందగారికి... సారీ గురువుగారికి నా వందనాలు. ఎందుకంటే ఇవి కూడా ఓ రకమైన విజ్ఞానాన్ని నింపుతాయి". రాసాడాయన.


ఇంతలో అతని స్నేహితుడు గిరి, అబ్బాయిరావ్‌కి ఫోన్ చేసి–

"ఏవిటిది!అలాంటి కథలు పెట్టావ్? అవ్వ!" అన్నాడు.

దానికి అబ్బాయిరావ్ చిన్నగా నవ్వి–

"అదే నా తెలివి!... ఇప్పటి వరకూ నేను పెద్దగా రాసి చచ్చిందేం లేదు. అరా కొరా బహుమతులు తప్ప, గొప్ప పేరు కూడా లేదు. ఇకపై వస్తుందన్న నమ్మకమూ లేదు. అందుకనే, అన్నీ ఆలోచించి... ఇలా అత్యంత






వివాదాస్పద కథల్ని ఏరి మరీ వాటిని సమూహంలో పెట్టి పొగుడుతాను. దాంతో సమూహంలో నా పేరు రేకు పళ్ళెంలా మోత మోగుతుంది. రేపు ఈ సమూహం వారు కూడా, వేరే వారితో ఈ విషయం చర్చించే అవకాశం కూడా లేకపోలేదు. అలా నా పేరు అక్కడక్కడా నాని, నేననే ఓ బోడి రచయితని ఒకడ్ని ఉన్నానని కొందరికైనా తెలుస్తుందని ఇలా చేస్తున్నాను. పైగా, నాకు తందానా అనడానికి కొద్ది మంది నా బాపతు వారు ఉండనే ఉన్నారు. హి...హి...హి...” నవ్వాడు.

“అలాగా? అయితే ఉండు, గుండూరావ్ రాసిన, ‘దిందూ దుప్పటీ, నువ్వూ నేనూ ఒకటి’ అనే ఓ మహత్తరమైన కథుంది నాదగ్గర. దాన్ని నీకు పంపుతాను.వచ్చే వారం అది పెట్టు. ఇంకా వివాదం మూటగట్టుకుని, సమూహంలో ఇంకా ఫేమస్ అయిపోతావ్” చెప్పాడు ఉత్సాహంగా.

దాంతో,అబ్బాయిరావ్ కథలు పెట్టిన ప్రతి వారం, ఇద్దరు, ముగ్గురు రచయిత్రిలు ఆనంద రావ్‌కి ఫోన్ చేసి మాటలతోనే కుళ్ళబొడిచే వారు.

ఆ కాల్స్‌లో బాగంగానే సత్యభామ అనే ఆవిడ ఫోన్ చేసి–

“ఏవిటండీ అతను పెట్టే కథలు! ఛీ పాడు, ఇలాంటివి అతని కుటుంబ సభ్యులతో పంచుకోగలడా?... అయినా మన సమూహంలో గుండె జబ్బు ఉన్నవాళ్ళూ, బలహీనమైన గుండె కలవారూ ఉన్నారు. అలాంటివారు ఇలాంటివి చదివి, ఉద్రేకానికి లోనై, వారికి ఏవైనా జరిగితే ఎవరు రెస్పాన్సిబిలిటీ?... అయినా, ఇలాంటి బోల్డ్ కథలు కావాలంటే నెట్‌లో బోలెడు దొరుకుతాయి. పేద్ద ఇతనికే తెలిసినట్టు పెడుతున్నాడు. నైతిక విలువలునై జాంతా అంటూ, దరిద్రంగా ఆ అవసరం కోసం ఆబగా పరిగెట్టడమే జీవితం అన్నట్టు వ్రాసిన ఆ కథల్ని, గొప్పగా నెత్తికెత్తుకుని సమర్థించడాన్ని ఏమనాలి? ఈ బాపతు కథలు కొందరికి ‘హనీ’లా అనిపించవచ్చు కానీ, సమాజానికి మాత్రం ‘హాని’ కదా?!!” అంటూ గగ్గోలు పెట్టడంతో...

ఆనందరావ్ ఇటు సమర్థించలేకా, అటు సర్దిచెప్పలేకా– “ఒన్ మినిట్!” అని వారి కాల్‌ని మ్యూట్‌లో పెట్టి, అబ్బాయిరావ్ లాంటి వాడికి అలాంటి శీర్షిక అప్పగించినందుకు గాను,తొడ పాశం పెట్టుకుని కళ్ళు తుడుచుకున్నాడు.

అలా ఆ రకం కథల్ని... సమూహంలో అందరూ ‘ఛీ!’ అన్నా సరే... మంచి చర్చ జరిగిందని అబ్బాయిరావ్ పొంగిపోయేవాడు. మళ్ళీ వారం కూడా అలాంటి దరిద్రగొట్టు కథలనే పెట్టేవాడు.

దాంతో ఆనందరావుకి తొడపాశం పెట్టుకోవడం తప్పేది కాదు. పోనీ తొలిగించి పడేద్దామంటే, మొహవాటం అడ్డొచ్చేది.

ఇవి సరిపోవన్నట్టు, కథపై చర్చించండ్రా మొర్రో అంటే...


“ఈ రోజు నేను పుల్ల ఐస్ తిన్నానోచ్” అని ఒకరనేవారు.

“పుల్లయిసా!? అబ్బా!! నాకూ చాలా ఇష్టం, నేనూ ఆ రోజుల్లో, నిక్కర్ల వయసుల ప్రైమరీ స్కూల్లో చదివేప్పుడు రోజూ తినేవాడిని” అని ఇంకొకరు.

“నేనూనూ ఐస్ తినేసి పుల్ల దాచుకుని, దాంతో బొమ్మరిల్లు కట్టేదాన్ని” అని మరొకరూ.


“నేను ఎర్ర ఐస్ మాత్రమే తినేదాన్ని... అప్పుడు నా మూతి ఎర్రగా అయిపోయేది. అప్పుడు మా పక్కింటి పిల్లాడు నన్ను, ఎర్ర మూతక్కా అని పిలిచేవాడు” అంటూ ఓ రచయిత్రీ గత వైభవాన్ని తల్చుకునేవారు.

ఇంకో రచయిత మరియు మాజీ క్రికెటర్



బంతేష్ మరికాస్త ముందుకెళ్ళి–

"ఈ రోజు ప్రఖ్యాత రచయిత పాళీరావు గారు, విధి వేసిన వింతబంతికి(యార్కర్‌కి) ఔట్ అయ్యారు. ఆయన బేట్‌తో(కలంతో) ఎన్నో విలువైన సెంచరీస్ చేసారు (వందల కొద్దీ కథలు వ్రాసారు). ఆయన టీట్వంటీ(మినీ కథలు, కార్డ్ కథలూ), వన్‌డే (సాధారణ కథ), టెస్ట్‌లు(నవలలూ) అని కాకుండా అన్నింటి లోనూ రాణించారు. ఏ పిచ్(పత్రిక) అయినా, ఆయన బ్యాటింగ్(శైలి) మాత్రం అధ్భుతంగా ఉండేది. చాలా మ్యాచ్‌లకి ఆయన అంపైర్‌గా (న్యాయనిర్ణేతగా) కూడా చేసారు. ఎన్నో మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్‌లు(పోటీల్లో బహుమతులు) కూడా సాధించారు. చివరి రిప్లే(ఆఖరి చూపు) చూడండి అంటూ, ముక్కులో దూదులతో పాడె మీదున్న అతని ఫోటో తీసి నేరుగా సమూహంలో పెట్టేసాడు ఉత్సాహంగా.




ఆ ఫోటో చూసీ చూడగానే– "కేవ్వ్ కెవ్వ్" అని అరిచి... తాగుతున్న వేడి టీ మొత్తం ఫ్యాంటు మీద ఒంపేసుకుని బేర్‌మని అరిచాడు అనందరావ్.

కొద్దిసేపటి తర్వాత, కోపంగా ఆ పోస్టు పెట్టిన రచయితకి ఫోన్ చేసి–

"ఏవిటండీ! ఈ దారుణం, అతనంటే నాకు ఎంతో గౌరవం, కానీ మొదటిసారి ఆయన పేరు చెబితే భయపడేలా చేసారు. ఇక ముందు ఇలాంటివి పెట్టకండి.... జడుసుకు చచ్చే ప్రమాదం ఉంది... ఏదో ఆంజనేయస్వామి దండకం చదువుకుని కుదుటపడ్డాను. ఇది చూసాక మళ్ళీస్నానం చేయాల్సి వచ్చింది." అని ఫోన్ పెట్టేసి ఓ బీ.పీ మాత్ర మింగాడు.

ఇక తమ కథలూ, కవితలూ, కార్టూన్లపై స్పందించమని, సమూహంతో పాటు ఆనంద రావ్ వ్యక్తిగత ఖాతాకూ పదుల్లో సందేశాలు వచ్చి పడుతున్నాయి.

మొహమాటానికి చదివి, ఒకటి బావుంది అనడం ఆలస్యం అన్నట్టు, మరో సందేశం వచ్చేది.

ఇలా అందరికీ సమాధానం చెప్పలేక నిశ్శబ్దంగా ఉండిపోయాడు ఆనందరావ్.

దాంతో కొందరు మరుసటి రోజు, నా కథ చదివారా సార్! అంటూ మరోసారి సందేశం పెట్టేవారు. ఇక కొన్ని సార్లు తప్పక, కథ చదవక పోయినా బావుంది అని చెప్పక తప్పేది కాదు. ఇక ఇలా కాదనుకున్నాడు.

కొన్ని రోజులు ఇలాంటివేం లేకుండా, సమూహానికి దూరంగా, కొంత ప్రశాంతంగా ఉంటే బావుంటుందనీ, బీపీ కూడా తగ్గుతుం దని, ఆనందరావ్ ఓ పథకం వేసాడు.


వెంటనే దాన్ని అమల్లో పెట్టాలని–

"ఈ మధ్య నా రెండు కళ్ళల్లో రెండు పువ్వులు పూసాయి. కళ్ళ డాక్టర్‌గారు ఇచ్చిన మందులు వాడాక, అవి వాడిపోయి రాలి పోయాయి. కానీ, కళ్ళకి ఏ మాత్రం శ్రమ కలిగించకూడదన్నారు. కనుక మిత్రులు పెట్టే కథలూ, కవితలూ, కార్టూన్లు చదవలేనని గ్రహించాలి" అని ఓ సందేశం టైపి, హాయిగా, తేలిగ్గా నవ్వేసి... హుషారుగా వెనగ్గా జార బడ్డాడు.

కానీ ఇంతలో "ఎవరు చేసిన ఖర్మ వారు అనుభవించక తప్పదు.." అంటూ ఫోన్ మోగ దంతో, తీసి చూసాడు.

కొందరు వాయిస్ మెసేజ్‌లు పెట్టారు. మరి కొందరు, కథ చదవలేనన్నారు కాబట్టి, నేను చదివిన నా కథ వినండి. విని ఎలా ఉందో మళ్ళీ వాయిస్ సందేశం పెట్టండి అని చెప్పడంతో–

'వీళ్ళు మారరు!' అనుకుంటూ కసిగా పళ్ళు కొరికేసాడు. దాంతో, బీపి మరికాస్త పెరగడం తో మరో మాత్ర మింగక తప్పలేదు.








కార్టూనిస్ట్ [illegible] **ఫన్** ప్రశ్నలకు-

# సుదర్శనమ్

## **పంచ్** సమాధానాలు

*Cartoons: Vanajasri*




✦ 'ధనమూల మిదం జగత్' అనే మాటను మీరు నమ్ముతారా?

**'ధనమేతే మదం జగత్!' అని నమ్ముతాను!... నమ్మని వాడంటూ ఉండదని కూడా నమ్ముతాను!**



✦ గోవిందా, కుంభకోణం, కైంకర్యం, శఠగోపం... వంటి పదాలను మన మీడియా నెగెటివ్ టర్మ్‌లో వాడటం భావ్యమంటారా?

**అక్కడ కొందరు 'స్వాహా' చేసే సాముల్ని... 'నెత్తిమీద చెయ్యి పెట్టే' ఆసాముల్ని...వాళ్ళకి 'జై' కొట్టే జనాల్ని చూసాక... ఆ పదాల్ని అలా వాడటం సబబేనని పబ్లిక్ భావించడం వల్ల మీడియా కూడా భావ్యమనుకుంటోందేమో!**




✦ గుండు అనగానే సున్నా అనుకుంటారు. కానీ సంపూర్ణం అని ఎందుకు అర్థం చేసుకోరు?!

**వాళ్ళకి 'గుండు' లేకపోవటం వల్ల అనుకుంటా!!**



✦ నవ్వించబోయి నవ్వుల పాలైన పరిస్థితి ఎప్పుడైనా ఎదురైందా?


**నవ్వించినా... నవ్వులేక నవ్వులపాలైన కొందరి పరిస్థితి ఎదురైంది! (ఇకఇకలకి పకపకలకి ఇగో అనేది ఎనిమీ మరి**




✦ Comedy stems from the zenith of tragedy అంటారు... మీరేమంటారు!?


**(అలా అన్నవాళ్ళు... ఆ అనేదేదో తెలుగులో అనొచ్చుగా...! వాళ్ళు ఇంగ్లీషులో అన్నాక... నేను తెలుగులో ఏదన్నా అంటే బాగుండదేమో?!)**

Tragedy stems from the failure of comedy అంటాను!!




✦ ఇంతవరకూ మీరు పోషించిన పాత్రల్లో తేలికైన పాత్ర ఏది? బరువైన పాత్ర ఏది?

**నిక్కరేసుకున్నవి తేలికైనవి... సూటు, కోటు, బూటువేసుకున్నవి బరువైనవి!**






✦ చేసి చూపించే దర్శకుడు బెటరా? చేసిన దాంట్లో నచ్చింది తీసుకునే డైరెక్టర్ బెటరా?


**చేసేదాన్ని చెయ్యనిచ్చి... ఆ తర్వాత చేసి చూపించే డైరెక్టర్ బెటర్!**

✦ ఓ మంచి పుస్తకం కోసం
beg - borrow - steal
తప్పు కాదట కదా!?
**బయ్యింగ్ అనేది బ్లడ్‌లో**
**లేనివాడి సూక్తి**
**అయ్యుంటది!...**
**అయినా, మీ దగ్గర ఇన్ని**
**'మంచి' పుస్తకాలు ఎందుకు**
**(ఎలా) ఉన్నాయో నాకు**
**ఇపుడు అర్థమయిందిలెండి!!**

✦ తెలుగుమీద మీకున్న పట్టుచూసి, పూర్వాశ్రమంలో మీరు తెలుగు లెక్చరర్ అని చాలామంది భ్రమ పడుతుంటారట!?
**అలా భ్రమ పడితే మనమెందుకు బాదర్ అవటం?...**
**ఆ భ్రమలో భయపడి మనతో మట్లాడటం మానేస్తే**
**బాధపడాలిగాని!!**







!)

✦ 'ఇమేజ్' కమెడియన్లకు వరమా? శాపమా?
**అనాదిగా... 'ఇమేజ్' వల్ల**
**వెలిగిపోయినవాళ్ళు ఉన్నారు...**
**'మూస'తో వెలిసిపోయినవాళ్ళూ**
**ఉన్నారు!...**
**లక్ బాబూ లక్!...**
**లక్ ఉంటే ఇమేజ్...లేకుంటే డామేజ్!**








✦ మీకు 'బ్రేక్' ఇస్తానని మాట తప్పిన దర్శకులు ఎవరైనా ఉన్నారా?
**మాట ఇవ్వకపోయినా...**
**బ్రేక్ ఇద్దామనుకుంటున్న దర్శకులు**
**ఉన్నారు!!**

✦ సెల్‌నంబర్ అడిగితే–
'420' (ఫోర్ట్వంటీ)
అన్నాడట ఒకడు!
వాడి నేపథ్యం ఏమై
ఉంటుందో!?
**'చంచల్ గూడ'**
**అయ్యుంటది!**

✦ మీ పేరును అస్త్రంగా సంధించిన సందర్భం వచ్చిందా?
**మరందుకనే మనిద్దరినీ**
**అమాయకులనేది... మనలాంటి**
**వాళ్ళ(కి) సొంత పేర్లు పనికి రావు...**
**అస్త్రాలుగానూ శస్త్రాలుగానూ**
**సంధించడానికి!!**



✦ కొత్త ఆర్టిస్టుల జీవితం అవకాశం వచ్చే వరకూ ప్రొడక్షన్ మేనేజర్ చేతిలోనూ, నటించాక ఎడిటర్ చేతిలోనూ ఉంటుందట!
నిజమేనా?
**ఇంతకీ...'డైరెక్టర్'**
**చేతిలో ఏమీ**
**ఉండదని మీ అభిప్రాయమా?!**



✦ నటుడై చాలా యేళ్ళే అయ్యింది కదా! సినిమా రాజకీయాలు ఒంటపట్టాయా?
**చాలా ఏళ్ళయితే... పడితే**
**గిడితే... వంట పట్టాల్సింది**
**'నటన' అనుకుంటా!...**
**ఉంటే, గింటే...**
**'రాజకీయాలు' కాదు!!**



**"పోదురూ, బడాయి! ఆ ముక్క నేనన్నట్లు నాకు గుర్తే లేదు" మొగుడి బుగ్గ మీద ఒక పోటు పొడిచి, బియ్యం ఏరిన చేట తీసుకుని వంటింట్లోకి నడిచింది మాణిక్యం.**

**నిర్ఘాంతపోయేడు గుర్నాథం – 'ఏమిటీ? మాణిక్యానికి గుర్తు లేదా?'**

మహా మహా గొప్ప జ్ఞాపకశక్తి మాణిక్యానిది. అంత మెమొరీ పవరు ఈ కాలం కంప్యూటరు క్కూడా వుండదనటం కొంత అతిశయోక్తి అయినప్పటికీ, ఆ స్థాయికి ఎంత మాత్రమూ తగ్గదు. కాలిక్యులేటరు లాగా వేగంగా లెక్కలు చేసే శకుంతలాదేవిని సునాయాసంగా బీట్ చేసేయగలదు మాణిక్యం.... ఎంత పాత విషయమైనా నానోసెకండులో వెయ్యోవంతులో గుర్తు తెచ్చుకుని టక్కున చెప్పేస్తుందే! అట్లాంటి మాణిక్యానికి ఇది గుర్తు లేదా?... అయోమయమో, ఆశ్చర్యమో, అంతకు మించిన ఇంకేదో ఎమోషన్లోనో కొట్టుకుపోతున్నాడు గుర్నాథం.

# మెమొరీ మాణిక్యం



డా॥ చివుకుల పద్మజ-9949979660


తన నాలుగేళ్ల వయసప్పటినించి అన్నీ గుర్తే మాణిక్యానికి.

బళ్ళో ఎవరు, ఎవర్ని ఏమన్నదీ... ఏ టీచర్‌కి ఏ కథ వున్నదీ, వూళ్ళో అందరిళ్ళలో ఏం జరిగేవి... తన మెదడు పొరల్లోనూ, నాలిక చివర్లోనూ బహు భద్రంగా ఉంటాయి. అవసరమైనప్పుడు అలవోకగా అలా... అలా వెలికి తీస్తుంది.

"అబ్బ! దోసకాయపప్పు మహా కమ్మగా వుండే మాణిక్యం" తన్మయత్వంగా చేతి వేళ్ళు నాక్కుంటూ మెచ్చుకుంటే...

"ఇదేం చూశారూ? నేను ఫస్టు క్లాసు చదివే ప్పుడు మా ఇల్లుగల వాళ్ళ తాతగారి తద్దినం భోజనం ఎంత బాగుందనుకున్నారూ!... అట్లాంటి దోసకాయ పప్పు మళ్ళీ నేను తిననే లేదంటే నమ్మరు గాక నమ్మరు" – మోకాలి మీద కొడితే మూతి పళ్ళు రాలినట్లు ఎవరిం ట్లోనో ఎప్పుడో యాభై ఏళ్ళ క్రితం తిన్న తద్దినపు భోజనం గుర్తు తెచ్చుకున్న మాణిక్యానికి తనన్న విషయం మాత్రం గుర్తు లేదా?

మరొకరోజు కూరలో కారం ఎక్కువై, కడుపులో మంటగా వుందే అంటే– "ఉంటుందుంటుంది! ఇప్పుడు తెలిసిందా ఆ మంట ఏంటో? పెద్దవాడిని కడుపుతో వున్నప్పుడు, మీ అమ్మ నాచేత బండెడు అంట్లు తోమించి, గుట్టెడు బట్టలు ఉతికించి, ఆపై ఒట్టి ఆవకాయ అన్నం పెట్టినప్పుడు నాకూ ఇట్లాగే మండింది..." పాతికేళ్ల తర్వాత అంత గొప్ప రిటార్టిచ్చిన మాణిక్యం ఈ ముక్క మాత్రం గుర్తు లేదం టుందా?




చుట్టపు చూపుగా విచ్చేసిన మాణిక్యం చిన్నబాబాయి తను ఎంతో ముచ్చట పడి అమెరికా నించి తెప్పించుకున్న షేవింగ్ కిట్టు అతి లాఘవంగా నొక్కేసినప్పుడు మాణిక్యం ఎంత నవ్విందనీ!...

"బాబాయికి ఈ కొట్టేసే అలవాటు ఇంకా పోలేదు. నేను రెండో క్లాసులో వున్నప్పుడు ఒకరోజు మా బాబాయి గోడ మీదనించి మా స్కూలు ఆయమ్మకి ఏదో మూట అందించటం చూసి ఏంటా అనుకున్నా. తీరా మర్నాడు పొద్దున్న వేన్నీళ్ళు పెట్టే ఇత్తడి బాయిలర్ కనపడక పెద్ద గొడవ. నాకేదో అర్థమై మా బామ్మ చెవిలో ఊదా. మా బామ్మ చీర కొంగు బిగించి మా ఆయమ్మని రెక్క పట్టుకు లాక్కొచ్చింది –పింజారి కుంకా, ఎక్కడే మా బాయిలర్ అని. ఆయమ్మ లబలబలాడి చెప్పింది, మీ అబ్బాయే ఇచ్చేడమ్మా! మార్వాడి దగ్గర తాకట్టు పెట్టి రెండు వందలిప్పించమని అని. కొడుకునేమనలేక, మా బామ్మ మింగలేక, కక్కలేక ఆ రెండు వందలూ మార్వాడికి సమర్పించి బాయిలర్ వెనక్కి తెప్పించింది. ఇహ ఆ మర్నాటి నుండి పొద్దున్న పూట బయట పెట్టడం, అందరి స్నానాలు కాంగానే స్టోర్ రూములో పెట్టి తాళం వెయ్యడం" విడతలు విడతలుగా పురాణం చెప్పినట్లు చెప్పి, పొగిలి పొగిలి నవ్విన మాణిక్యమేనా ఇప్పుడు ఈ మాట అంటోంది?

బీరకాయ పీచు బంధుత్వాలను గుర్తుంచు కోవటంలో కూడా మాణిక్యం గొప్ప దిట్ట.

ఒక పెద్దాయన ఒకసారి పెళ్ళిలో కలిసి "గుర్తుపట్టావుటే అమ్మాయీ" అంటే "అయ్యో! ఎందుకు గుర్తు లేదూ? ఒకసారి సంక్రాంతి తర్వాత మా ఊరొచ్చారూ, సరుకులు రేట్లు తక్కువని రైలెక్కి మరీ వచ్చి ధాన్యం, పప్పు

మాతో పాటు టోకున కొనుక్కెళ్ళారూ, తీరా తర్వాత చూస్తే మా వాటా సరుకులు బరువు తగ్గాయి, ఆ మావయ్యగారే కదా మీరు!" మాణిక్యం దెబ్బకి పెద్దాయన మొహం చిన్న బుచ్చుకుని గడుసుదానివే అని జారుకున్నాడు.

ఇంత ఘనచరిత్ర కలిగిన మాణిక్యం ఈ మాట మాత్రం గుర్తు లేదంటుందా?

తన నీలంరాళ్ల నెక్లేసు ఆడపడుచు కూతురు మహాలక్ష్మికి ఇస్తానని మాట ఇచ్చింది మాణిక్యం కొన్నేళ్ల క్రితం.

మరి ఆ మాట మనస్ఫూర్తిగా అందో? లేక అప్పుడు ఇంట్లో వున్న చుట్టాలందరి ముందు మెహర్బానీకే చెప్పిందో? ఇప్పుడు ఆ పిల్లకి పెళ్లి కుదిరి, మగపెళ్ళివారికి పెట్టుపోతల లెక్క చెప్పాలని చెల్లెలు అడగలేక అడిగింది గుర్నాధాన్ని వదిన నెక్లేసు ఇస్తానంది కదా అన్నయ్యా, మాకు కాస్త భారం తగ్గుతుంది కదా అని.

సాక్షాతూ ఇస్తానన్నది మాణిక్యమే కాబట్టి భరోసా ఇచ్చేసేడు పెళ్ళివారికి.

తీరా విషయం చెప్పగానే... అదోరకంగా చూసింది మొగుడి వైపు.

అప్పుడే గుండె గుభిల్లుమంది గుర్నాధానికి.

ఆ మాటా... ఆ మాట ఇచ్చిన సందర్భమూ గుర్తుచెయ్యబోయేడు భార్యకి.

"మాణిక్యం! ఒకసారి గుర్తు తెచ్చుకోవే. మా చెల్లెలు, దాని అత్తింటివారు అప్పుడు ఒక పెళ్లికొచ్చి మనింటికొచ్చారూ!"

"అయ్యో! ఎందుకు గుర్తు లేదూ?... నేను చేసిన కందిపచ్చడి బాగుందని తెగ మెచ్చుకున్నారు కూడానూ."

"ఆ! అదే... అదే... భోజనాలయ్యాక, నేను పడక్కుర్చీలో పడుకుంటే, తాంబూలం చుట్టి ఇచ్చావు."

"అవునవునండోయ్. ఆ తమలపాకులు మా తమ్ముడు పొన్నూరు నుండి పంపించాడు. పిచ్చి వెధవ. నేనన్నా, మీరన్నా ఎంత అభిమానమో వాడికి..."

"సరిగ్గా, అప్పుడే! మహాలక్ష్మిని వొళ్ళో కూర్చోపెట్టుకుని, నిజంగా ఇది మహాలక్ష్మే, నీ పెళ్ళికి నా నీలం రాళ్ళ నెక్లేసు చదివిస్తాను అని చెప్పావుగా."

"పోదురూ, బడాయి! ఆ ముక్క నేనన్నట్లు నాకు గుర్తే లేదు."

మాణిక్యానికి గుర్తులేదా అని గుర్నాధం నిర్ఘాంతపోయిన సందర్భం ఇదే.

పలుపలు విధాలా విచారించీ, ఆలోచించీ, చించీ, వంట ముగించి వచ్చిన మాణిక్యం వెనక మళ్ళీ పడ్డాడు గుర్నాధం –

"ఒక్కసారి గుర్తు తెచ్చుకోవే. నువ్వే చెప్పేవు కదా అని నేను అక్కడ పెళ్ళివాళ్ళ దగ్గర పిల్లకి పెట్టాల్సిన బంగారంలో నెక్లేసు ఇస్తామని ఒప్పుకొని వచ్చాను. నా మాట నిలపవే మాణిక్యం."

మెత్తగా నవ్వి వెండి కంచంలో వేడి వేడి అన్నం, అధరువులు వడ్డించి మొగుడికి మహా ప్రేమగా తినిపించింది గానీ, నోటి నించి మాట మాత్రం రాలేదు.

దేనికైనా సామ, దాన, బేధ, దండోపాయాలు వాడమన్నారు పెద్దలు.

మొదటి మూడు మాణిక్యం దగ్గర పని చేయవు, నాలుగోది అసలు అసంభవం. మరి, మిగిలిన దారి?... బతిమాలేడు, బామాలేడు, బుజ్జగించేడు, మొత్తుకున్నాడు, జుట్టు పీక్కుని రకరకాల విన్యాసాలు చేసేడు గుర్నాధం.


ఎంత చేసినా ఆడపడుచు కూతురికి తన నీలంరాళ్ల నెక్లేసు ఇస్తానని చెప్పిన మాట మాత్రం మాణిక్యానికి గుర్తు రాలేదు(ట).





# నెల నెలా నవ్వుల వెన్నెల


**ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు** అందరూ కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు **ప్రతి నెలా ఒక అంశం మీద** హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- రంగులు


















తెల్ల చీరలు కట్టి కట్టి బోరు కొట్టిందని
రంగు చీర కట్టుకెళ్తే ఎవరూ భయపడటం లేదటా!!



మన రాష్ట్రం అభివృద్ధి చెందుతున్నట్లు
కలలొస్తున్నాయి కానీ-అవన్నీ
రంగుల్లో రావడం లేదు డాక్టర్..
PSHYCHIATRIST
SPECIALIST FOR SLEEP PROBLEMS
ప్రసిధ్ధ



ఈ బల్బు ఎన్ని రంగుల్లో వున్నా, మనకి మాత్రం నలుపే కదా!!
28/01/2021


ఆయనేమో తెల్లజుట్టుకు
నల్లరంగు... మా చిన్నాడేమో
నల్లజుట్టుకు తెల్లరంగు
వేసుకుంటారు... వదినా!


బతికుండగా ఓసారి వెళ్లి రంగులు
మార్చినట్లు పార్టీలు మార్చేవాడట.
అందుకే అలా ఏర్పాటు చేశారు..!!


హోలీ రంగులు రోడ్డులో
నడిచే వాళ్ళ మీద
కూడా జల్లాడట....
పెండేల


ఈ వయస్సులో నీకు రంగులు అవసరమా తులసి?
తమరికి విగ్గు అవసరమైనప్పుడు నాకూ ఇది అవసరమే!!


ఆ రమేష్ రంగులు మార్చే ఊసరవెల్లే బాబూ!
ప్రేమించానంటూ వెంట బడ్డాడా, సరే పెళ్ళి చేసుకుందాం
వచ్చి మా వాళ్ళతో మాట్లాడమన్నా! అంతే, పత్తా లేడు!

**ఒక మారుమూల పల్లెటూర్లో పుట్టిన సునీల్... చిన్నప్పటినుండి సిటీలో హాస్టల్‌లో ఉండి... చదువు పూర్తి చేసి... అక్కడే సెటిల్ అయ్యాడు.**

**సంక్రాంతి పండగకి తన స్వంత ఊరు వచ్చాడు. చిన్నప్పట్నించి సిటీలో చదువుకున్నాడు. కాబట్టి సునీల్‌కి ఊర్లో స్నేహితులు ఎవరూ లేరు. ఒక్కడే ఎంతసేపని కాలం గడుపుతాడు చెప్పండి... బోర్ కొట్టి... పక్క ఊర్లో ఉన్న థియేటర్‌లో సినిమాకి వెళదామనుకున్నాడు.**

**అనుకున్నదే తడవుగా ఆ సాయంత్రమే సినిమాకి బయలుదేరాడు.**

ఆ రోజు షో బాగా లేట్‌గా వేసారు... ఎలాగూ వచ్చాను కాబట్టి సినిమా చూసే వెళదామని సునీల్ నిర్ణయించుకున్నాడు. మొత్తానికి సినిమా అయేసరికి రాత్రి పదకొండు గంటలు అయ్యింది.

ఎవరైనా తన ఊరి వాళ్ళు ఉన్నారేమోనని చుట్టూ చూశాడు. వాళ్ళ ఊరు వాళ్ళు ఎవరూ లేరు. కొద్దిగా భయపడుతూనే ఒక్కడు ఇంటిదారి పట్టాడు.

# చిల్లర దెయ్యం



సాయిలక్ష్మి ఉత్తరాపల్లి- 9392046029

'ఏమిటో! మా ఊరు మనుషులు, కనీసం సినిమా చూడడానికైనా రారు' అని మనసులో అనుకుంటూ తన సైకిల్ వైపు నడిచాడు.


కొంత దూరం వచ్చాక సైకిల్ కూడా మొరాయించింది. చైన్ తెగిపోయింది.

'అయ్యో! ఇప్పుడు ఎలాగా?... ఈ చుట్టు పక్కల ఏ మెకానిక్ షాపు లేదు' అనుకుంటూ...

'అయినా, నాదే తప్పు! ఈ పాత సైకిల్‌ను తెచ్చాను నా బైక్ ఉన్నా... థియేటర్‌కి పావు గంటే కదా దూరం అని... ఈ సైకిల్‌పై చిన్నప్పటి మమకారంతో తెస్తే ఇలా అయ్యింది' అనుకుని...'ఇప్పుడు ఎలా వెళ్ళాలో ఆలోచించాలి' అనుకుంటూ కాసేపు అక్కడే ఉన్నాడు.

వాళ్ల ఊరివైపు వెళ్ళేవారు ఎవరూ సునీల్‌కి కనిపించలేదు.

ఇక లాభం లేదనుకుని, సైకిల్‌ని ఒక పక్కన ఉంచి, 'రేపు దీని పని చూడవచ్చు' అని తాళం వేసి బయల్దేరాడు.




అలా నడుచుకుంటూ వెళ్తున్నాడు.

దారిలో ఒక పెద్ద మర్రిచెట్టు... పెద్ద పెద్ద ఊడలతో కనిపించింది.

ఆ మర్రిచెట్టు గురించి సునీల్ వాళ్ళ ఊరు వాళ్ళు కథలు కథలుగా చెప్పుకుంటారు. సడన్‌గా ఆ విషయం గుర్తుకు వచ్చింది సునీల్‌కి.

ఆ మర్రిచెట్టు చాలా పురాతనకాలం నుండి ఉందని దానిపై దెయ్యాలు ఉంటాయని రాత్రి పూట ఎవరైనా అటు నుంచి వస్తే వాళ్ళ పని పడుపోతుందని... ఇలా కథలు కథలుగా చెప్పుకుంటారు.

ఇవన్నీ సునీల్‌కి గుర్తుకువచ్చాయి.

అలా ఆ మర్రిచెట్టును చూస్తూ కొంత సమయం ఉండిపోయాడు. చెమటతో అతని షర్ట్ తడిసిపోయింది. ఏది అయితే అదయ్యింది అని అనుకుంటూ ఆ మర్రిచెట్టు దాటాడు.

అప్పుడు మొదలయింది అసలు కథ!

ఆ తర్వాత ఒక పెద్ద తోట ఉంటుంది.

దానిని సునీల్ వాళ్ళ ఊరువాళ్ళు దెయ్యాల తోట అంటారు. అది వాళ్ళకి ఒక స్మశానం. ఆ ఊరివాళ్ళ శవాలను అక్కడే పాతిపెడతారు. మర్రిచెట్టు నుంచి తప్పించుకోవచ్చేమో గాని, దెయ్యాలతోట నుండి తప్పించుకోలేము అని ఊరు వాళ్ళు అంటారు.

రాత్రి ఏడు గంటల తర్వాత ఆ తోటలోకి కాదు కదా దాని దరిదాపుల్లోకి కూడా ఎవరూ వెళ్ళరు. సుమారు ఐదు నిముషాలు పడుతుంది ఆ తోట దాటడానికి.

సునీల్‌కి గుండె కొట్టుకునే వేగం పెరిగిపోతోంది.

సునీల్ ఆ తోట వేగంగా దాటాలని చాలా స్పీడ్‌గా నడుస్తున్నాడు.


సడన్‌గా అతని 'ఘల్లు ఘల్లు'మని శబ్దం వినిపించింది.

దెయ్యాలు పట్టీలు, గజ్జెలు వేసుకుని మన వెనుకనే వస్తాయని... తర్వాత మన పని పడ్తాయని చిన్నప్పుడు ఊర్లోవాళ్ళు అనుకోవడం విని ఉన్నాడు. సునీల్‌కి చాలా భయమేసింది.

నడక ఇంకా వేగం పెంచాడు.

ఘల్లు ఘల్లుమనే శబ్దం ఇంకా పెరిగింది.

ఎంత వేగంగా నడిస్తే... ఆ శబ్దం కూడా



అంతే ఎక్కువగా పెరుగుతోంది.

ఇక నా పని అయిపోయింది అనుకుని సునీల్ ఇంకా వేగంగా పరుగెత్తాడు. అతని నడక వేగంతో పాటు ఆ శబ్దం కూడా పెరిగింది.

గుండె దిటవు చేసుకుని మొత్తానికి ఎలా గోలా తోట దాటి, వేగంగా నడిచి తన ఊరు చేరుకున్నాడు.

'అరగంటసేపు అరచేతిలో ప్రాణాలు పెట్టుకున్నాను' అనుకుంటూ తన ఇంటిముందున్న బోరు దగ్గరికి వెళ్లి, నీళ్ళు తోడడానికి ముందుకి వంగాడు.

నీళ్ళు తాగడానికి సునీల్ ముందుకి వంగగానే తన జేబులో వున్న చిల్లర డబ్బులు కిందపడిపోయాయి.

సునీల్ సినిమా హాల్లోకి వెళ్ళేముందు మొక్కజొన్న కండె కొనడానికి ఇరవై రూపాయలిచ్చి ఒక కండె తీసుకున్నాడు. ఆమె చిల్లర ఇచ్చింది.

ఆ చిల్లర తన జేబులో వేసుకున్న విషయం మర్చిపోయాడు. ఇప్పుడు అవి కింద పడేసరికి అదంతా గుర్తుకు వచ్చింది.

సునీల్ కాసేపు అయోమయంలో ఉండిపోయాడు.

జరిగిన దానికి నవ్వాలో...

ఏడవాలో తెలియక అలా ఉండిపోయాడు.

'నేను అరగంటసేపు భయపడింది చిల్లర దెయ్యానికా!' అని మనసులో అనుకుంటూ మన భయమే దెయ్యం అనుకున్నాడు.

ఇంతకూ సునీల్‌ని భయపెట్టిన దెయ్యం ఎవరో మీకు తెలిసింది కదా?

అదేనండి! 'చిల్లర!' అతను వేగంగా నడిచేసరికి అతని జేబులో ఉన్న చిల్లర శబ్దం పెరిగింది. అతను నడక వేగం పెంచేసరికి చిల్లర శబ్దం కూడా పెరిగింది.

ఇలా సునీల్‌ని హైలెవెల్లో భయపెట్టిందా చిల్లర దెయ్యం!




**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి పంపిన ఈమెయిల్ పట్టుకుని స్నేహితుని దగ్గరకు వెళ్తాడు చందు. అక్కడ రామం భార్య విషయం తెలిసి చందుకి ఓ సంబంధం గురించి చెబుతుంది. ఆ అమ్మాయిని హోటల్‌లో కలుస్తాడు చందు. ఆ అమ్మాయి చందుకి నచ్చదు. రచన డాన్స్ నేర్పించడానికి ఇందువాళ్ళింటికి వెళ్తుంది. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక కారు దగ్గరకు వెళ్ళిన సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది.

ప్రస్తుతం...

**"మన మీడియాకు తెలియనివ్వకండి సర్! గోరంతలుంటే కొండంతలు చేస్తారు." అన్నాడు చందు, రాఘవరావుతో.**

**'వీడెక్కడ దాపురించాడు నా ప్రాణానికి. మాంచి..పబ్లిసిటీని కాలదన్నుకో మంటున్నాడు.' అని మనసులో అనుకొని... బయటికి మాత్రం-"ఛ! ఛ!! చెప్పను. ఎంతైనా మన తెలుగు ఆడపిల్లలాయె..."అన్నాడు రాఘవరావు.**

ఒకే రాత్రి ఇద్దరు అమ్మాయిలు కనిపించ కుండా పోవడం, అదీ ఒకే కార్యక్రమానికి వెళ్ళి వస్తున్నవారు మాయమవడం పోలీసులకు ఏమాత్రం ఆశ్చర్యాన్ని కలిగించలేదు.

ఏదో లింక్ ఉందనే విషయం పోలీసులకు అర్థమయ్యింది. మొత్తం హ్యూస్టన్ నగరంలోని అన్ని పోలీస్‌స్టేషన్లను, మోటర్‌వే(హైవే) పోలీసులను అలర్ట్ చేసారు.

"భార్యను ఎవరైనా కిడ్నాప్ చేస్తే ఆనందిం చక కంప్లైంట్ ఇవ్వడానికొచ్చాడేంటో ఆ విడా కుల ఇండియన్ లాయర్ రామం." అన్నాడు ఒక పోలీసు మరోక పోలీస్‌తో.

"జోకా?"

"కాదు. కోపం."

"ఎందుకు?!"

"నాకు నా భార్యకు విడాకులు ఇప్పించింది అతడే. ఇస్తే ఇప్పించాడు కానీ, నెల నెలా నా సగం జీతం నా భార్యకు వెళ్లేలా వాదించాడు కోర్ట్‌లో. ఇప్పుడు తిక్క కుదిరి ఉంటుంది." అన్నాడు మొదటి పోలీసు.

ఇలా పోలీసులు రకరకాలుగా ఆలోచిస్తూ డ్యూటీలోకి దిగారు.

ఆ రాత్రి అందరు రాఘవరావు ఇంటికి వచ్చారు.

రాఘవరావు భార్య, ఇందు బట్టలు మార్చు కోవడానికి లోపలి గదుల్లోకి వెళ్ళారు.

రామం, చందు, రాఘవరావు సోఫాలో కూర్చున్నారు.

"ఏం పరేషాన్ కాకండి... పోలీసులు మీ భార్యను వెతికిపెడతారు." అన్నాడు రాఘవ రావు.

రామం షాక్ లో ఉన్నాడు.

చందుకు కూడా ఏం మాట్లాడాలో తోచడం లేదు.

ఇందు వాళ్లిద్దరికి మంచినీళ్ళు తెచ్చి ఇచ్చింది.

"సౌమ్య మీకెలా పరిచయం?" అడిగింది ఇందు, రామాన్ని.

"వాళ్ల నాన్నగారు నాక్లైంటు."అన్నాడు రామం.

"అంటే?..."

"సౌమ్య తల్లిదండ్రులకు విడాకులిప్పించింది నేనే!" అన్నాడు రామం.

"ఓ..." అంది ఇందు ఏం మాట్లాడాలో తెలియక.

మనసులో మాత్రం...'ఎంత మందికి విడాకులు ఇప్పించి చచ్చావో ఇలా అయ్యింది...ఏ పాత క్లైంటో కోపంతో రచనను ఎత్తుకుపోయి ఉంటాడు.' అని అనుకుంది.

ఆశ్చర్యం ఏమిటంటే, రాఘవరావు కూడా అలాగే అనుకున్నాడు.

రామం ఏ కేసులు పడితే ఆ కేసులు తీసుకోడని చందుకు బాగా తెలుసు.

'ఎందుకో ఎవరో ఇందును కిడ్నాప్ చేయబోయి రచనను కిడ్నాప్ చేసారేమో అనిపిస్తోంది!' మనసులో అనుకున్నాడు లాయర్ రామం.

రాఘవరావు భార్య మాత్రం–'మా ఇందుకు, ఈ చందు అనే కుర్రాడు భలే జోడి అవుతాడని పిస్తోంది!' అనుకుంది.

✦✦✦

ఓసే ఫోన్ ఛార్జింగ్ పెట్టాక, ఆన్ అయ్యింది. చూస్తే సుబ్బు నుండి 172 మిస్సుడు కాల్స్, ఓలే నుండి 30 మిస్సుడు కాల్సు ఉన్నాయి.

"కష్టమరే దేవుడు. ముందుగా నేను సుబ్బుకు ఫోన్ చేయ్యాలి. కానీ నాకు ఈ మధ్య దేవునిపై నమ్మకం పోతోంది. అందుకే ఓలేకు ఫోన్ చేస్తాను." అనుకుంటూ ఓలేకు ఫోన్ చేసాడు ఓసే.

ఓలే ఫోన్ ఎత్తలేదు. ఓలే బదులుగా సౌమ్య ఫోన్ ఎత్తింది.

"హలో..."

ఆడగొంతు వినిపించేసరికి, కంగారు పడ్డాడు ఓసే.

కిడ్నాప్ చేసిన అమ్మాయిని కట్టేయకుండా, ఆమె చేతికి ఫోన్ ఇచ్చి వీడేం చేస్తున్నట్లు... అనుకున్నాడు ఓసే.

"హలో ఓసే... చెప్పు! ఏంటి మ్యాటర్?..." అంది సౌమ్య.

"న..నా పేరు నీకెలా....?"

"నీ మొహం! ఏంటి చిన్నపిల్లల డౌట్? ఫోన్ రింగవగానే ఫోన్‌లో నీ పేరు కనిపించింది."

"వాడేం చేస్తున్నాడు?"

"బాత్‌రూములో ఉన్నాడు."

"ఫోన్ నీకెందుకిచ్చాడు?"

"సిల్లీ క్వశ్చన్!"

"అసలు ఎవరు నువ్వు?"

"నీ భార్య లిండాను అడుగు.చెప్తుంది. అన్నట్టు...ఆమె బ్యూటీపార్లర్ ఎలా సాగుతోంది?... నీ బామ్మర్ది..అదే ఆమె తమ్ముడు ఇంకా రేసులు ఆడుతున్నాడా? అన్నట్టు నీ కారుకు పడిన సొట్ట ఎలా ఉంది? అదే...ఆ తెల్లకారు...KV 5432."

"అసలు ఎవరు నువ్వు?" ఈసారి భయం భయంగా అడిగాడు.

ఆమె చెప్పబోయేంతలో... ఓలే బయటికి వచ్చాడు. ఆమె ఫోన్‌లో మాట్లాడుతుండడం చూసి కంగారుపడ్డాడు.

"ఏయ్! నిజం చెప్పు... మర్యాదగా నిజం చెప్పు? ఎవరికి ఫోన్ చేసావ్?... పోలీసులకే కదూ?"

"ఆపు! నీ ఆస్కార్ యాక్టింగ్! పోలీసులకు నేనెందుకు ఫోన్ చేస్తాను? నీ తోడు దొంగ ఫోన్ ఇది... తీసుకో!!" అంది.

ఓలే ఫోన్ లాక్కొని, ఓసే ను బండబూతులు తిట్టసాగడు.

ఓసేకు పిచ్చెత్తినట్లయ్యింది.

ఫోన్ కట్ చేసాడు.

ఓసే కు సౌమ్య మాటలు వినగానే భయం పట్టుకుంది.

కొంపదీసి ఆమె పోలీసు మనిషా?...



అంటే... ఇప్పుడు ఆ సుబ్బుకు ఫోన్ చేయడం రిస్క్. కావాల్సిన అమ్మాయిని ఎలాగూ మైఖేల్ గాడు ఎత్తుకుపోయాడు. ఇక నేను సుబ్బు ఫోన్ ఎందుకు లిఫ్ట్ చేయాలి? వద్దు... అమ్మో!... పోలీసుల నిఘా ఉంది... రెండు రోజులు సైలెంట్‌గా ఉండాలి. ఇలా ఆలోచించిన ఓసే, తన సెల్ ఫోన్లన్నీ స్విచ్ ఆఫ్ చేసి, ఫ్రిజ్ లోని బీరు తెచ్చి తాగుతూ... పాత కామెడీ సినిమా చూడసాగాడు.

✦✦✦

సోఫాలో పడి ఉన్న రచన నెమ్మదిగా కళ్ళు తెరిచి చూసింది.

రోడ్డురోలర్ కిందపడి నలిగిపోతున్న అప్పడాల శబ్దం ఏదో వినిపించడంతో కాస్త పరికించి చూసింది.

అదే హాల్‌లో దూరంగా ఒక భారీకాయుడు టాం& జెర్రీ చూస్తూ ఓ పెద్ద చిప్స్ ప్యాకెట్ పెట్టుకొని పరపరా చిప్స్ నమిలేస్తున్నాడు.

మధ్య మధ్యలో బీర్ తాగుతున్నాడు.


టైం ఎంతైందో కూడా రచనకు అర్థం కాలేదు. తనను ఎందుకు కిడ్నాప్ చేశాడో కూడా అర్థం కాలేదు.

ఐతే అకస్మాత్తుగా అతడి చూపు ఆమె మీదపడింది.

"ఓహ్! మేడం. లేచారా... హలో!" అన్నాడు మైఖేల్ ఇంగ్లీష్‌లో గౌరవంగా.

"హలో..." అంది రచన.

మైఖేల్ గౌరవంగా లేచి నిలబడి–




"మేడం! వాష్ రూం అక్కడుంది!" అన్నాడు చూపిస్తూ.

'అసలు ఎవరు వీడు? కిడ్నాపరేనా? హైదరాబాద్ చీరల షాపులోకి కష్టమర్‌ను వెల్కం చేసినట్లు ఇంత మర్యాద చూపిస్తున్నాడేంటి?'

ఆమె తలూపి పైకి లేచి, వాష్‌రూంకు వెళ్ళి వచ్చింది.

మేఖేల్ మళ్ళీ తన చిప్స్ తినే పనిలో మునిగిపోయి, టీవీ చూస్తున్నాడు.

ఆమెను చూడగానే మళ్ళీ గౌరవంగా–

"టవల్ అక్కడుంది మేడం. కొత్త టవల్.." అన్నాడు– హ్యాంగర్ వంక చూపిస్తూ.

'వార్నీ! కొత్తల్లుడికి మర్యాద చేసినట్లు మర్యాదలు చేస్తున్నాడే... కొంపదీసి ఇప్పుడిప్పుడే ట్రైనింగ్ తీసుకుంటున్న బచ్చా కిడ్నాపరా?'

ఆమె టవల్ తీసుకొని మొహం తుడుచుకుంటూ– "ఎవరు నువ్వు? నన్నెందుకు తీసుకొచ్చావ్?" అంది.

అతడు నవ్వి–"సారీ మేడం! నాకు కారణాలు తెలియవు." అన్నాడు.

"కారణాలు తెలుసుకోకుండా ఎందుకు కిడ్నాప్ చేసావ్?" అంది.

"అలా అంటారేంటి మేడం? ఇది నా వృత్తి. కారణాలు నాకెందుకు?" అన్నాడు.

"అంటే... నన్ను కిడ్నాప్ చేయాలని డిసైడ్ అయ్యింది నువ్వు కాదా?" అంది.

"కాదు!" అన్నాడు.

"మరి ఎవరు?"


"చెప్పను మేడం!" అన్నాడు నవ్వుతూ.

"అంటే... నువ్వు డైరెక్ట్ కిడ్నాపర్ కాదన్న మాట. నన్ను కిడ్నాప్ చేయమని, ఎవరో ఎవరికో కాంట్రాక్ట్ ఇచ్చారు. ఆ కాంట్రాక్టర్‌కు నువ్వు సబ్‌కాంట్రాక్టర్... అవునా!?"

మైఖేల్ కళ్లు, టాం&జెర్రీ సీరియల్ షోలో టాం లా పెద్దవయ్యాయి.

"మీరు తెలివైన వాళ్ళు మేడం...అసలు ఎవరు మీరు?" అన్నాడు.

"లాయర్ భార్యను. మా ఆయన ఎవరికో విడాకులు ఇప్పించి ఉంటాడు. మా ఆయనను బెదిరించడానికో... సతాయించడానికో ఈ కిడ్నాప్ అయ్యుంటుంది. అంతకు మించి ఏం ఉంటుందిలే..." అంది కూర్చుంటూ.



మైఖేల్ నవ్వి– "ఓహ్...లాయరా? క్రిమినల్ లాయర్?" అన్నాడు.

"విడాకుల లాయర్..." అంది.

మైఖేల్ ఆశ్చర్యంగా చూస్తూ–

"పేరూ...?"అన్నాడు.

"లాయర్ రామం!" అంది.

మైఖేల్ కళ్లు మెరిశాయి.

గొంతులో మరో రెండు రెట్లు గౌరవం ప్రవేశించింది.

"హే...ఆ లాయర్ నాకు తెలుసు మేడం!" అన్నాడు మైఖేల్.

"ఎలా?"

"నా గురించి పోలీసులకు చెప్పనంటే చెప్తాను." అన్నాడు.

"చెప్పను!" అంది.

"ఒట్టేయండి..."


"సరే, మా ఆయన మీద ఒట్టు!" అంది.


"నాకు విడాకులు ఇప్పించింది మీ భర్తనే!" అన్నాడు మైఖేల్.

"సరీ...పోయింది...పో!" అంది రచన.

"అయ్యో! నాకు మీ భర్త అంటే చాలా గౌరవం మేడం. చాలా గొప్పవారు. నా పెళ్ళాం పిశాచి... విడాకులతో పాటుగా, చాలా డబ్బు కూడా అడిగింది. మీ భర్త చాలా అద్భుతంగా వాదించారు. లేకపోతే నా డబ్బంతా నా భార్యకే వెళ్లిపోయి ఉండేది. కోర్టులో ఆయన ఒక్కొక్క పాయింట్ వాదిస్తుంటే...నా పెళ్లాం మొహం చూడాలి. అడ్డంగా కోసేసిన చిలగడదుంపలా కంది పోయేది. మీ ఆయనతో వాదించడ మంటే... నాతో వాదించినంత ఈజీ అను కుంది నా పెళ్ళాం... నా దగ్గర మీ భర్త నిమ్మ కాయంత ఫీజు తీసుకొని... గుమ్మడికాయంత విజయాన్ని అందించారు. నాకు మీ ఆయనలో నచ్చింది–వాదించడం కాదు మేడం! వినడం. హ్యూస్టన్‌లో ఏ విడాకుల లాయరూ, మీ భర్త ఇచ్చినంత సమయాన్ని ఇవ్వడు... వినడు." అన్నాడు మైఖేల్.

ఆ కిడ్నాపర్ తన భర్తను పొగుడుతుంటే, ఆమెకు గాలి బుడగ మీదికి ఎక్కి గాలిలో తేలిపోతున్నట్లుగానే ఉంది... తమాయించు కుంటూ–"ఇంతకు నీకూ... నీ భార్యకూ గొడ వేంటి?" అంది రచన.




"చెప్తాను!... మీరు కాఫీనే కదా మేడం తాగేది?" అన్నాడు.

"టీ తాగుతాను. అప్పుడప్పుడు కాఫీ... ఇప్పుడు కాఫీ ఓకే..." అంది.

అతడు కాఫీ మిషన్ ఆన్ చేసాడు.

"ఏమైనా తింటారా మేడం?" అడిగాడు.

"ఏదైనా ఓకే!" అంది రచన.

"వెజ్...! నాన్‌వెజ్?" అన్నాడు.

"వెజ్!"

ఫ్రిజ్‌లో నుండి బంగాళాదుంప టమాటా ఉల్లిగడ్డ, ఫ్రిజ్ మీద నుండి బ్రెడ్ తీసి... శాండ్ విచ్ తయారు చేస్తూ... చెప్పసాగాడు....

"అయినా విడాకుల లాయర్ భార్య మీరు. మీకు తెలియనిది ఏం ఉంటుంది చెప్పండి. మీ ఇండియన్స్‌లాగా పెద్ద పెద్ద కారణాలకు విడాకులు ఉండవు. మీ ఇండియన్స్‌కు ఐతే... భార్యా భర్తల మధ్య గొడవలు ఐతే మంచో–చెడో చెప్పడానికి పెద్దవాళ్లు ఉంటారు. విడిపోవాలంటే... సమాజం ఏం అనుకుంటుందో అని ఒక భయం ఉంటుంది. మీ దగ్గర ఎవరైనా విడిపోయుంటే ఏవో పెద్ద పెద్ద కారణాలు ఉంటాయి. చాలా చర్చలు, వాదోపవాదాలు అయ్యుంటాయి. మా దగ్గర అలా కాదు కదా?"

మైఖేల్ కూరగాయలు కట్ చేసి, బ్రెడ్ మధ్యలో సర్ది– "సాస్ ఏం వెయ్యాలి మేడం? రాంచ్ వెయ్యాలా? మస్టర్డ్ సాసా!" అన్నాడు.

"రాంచ్ లో సోడియం ఎక్కువ ఉంటుంది. మస్టర్డ్‌సాస్ ఐతే బెటర్!" అంది రచన. **(సశేషం)**

**"ఏవండి... ఆవిడ వచ్చింది."**

**"ఎవరు?"**

**"ఎలా చెప్పను!"**

**"ప్రేమతో..."**

**"ఆమె...."**

**" దేవతా..."**

**"కాదు...దెయ్యం!"**

**"నేను...శైలజ! " అంటూ వారి మధ్య గొడవ పెరుగుతున్న విషయం గమనించి హాలులోకి వచ్చింది శైలజ.**

# అనుకున్నదొక్కటి

దుర్గమ్ భైతి- 9959007914

శైలజను చూడగానే సుబ్బారావు మొహం వేయి మెగావాట్ల విద్యుత్ బల్బులా వెలిగి పోయింది.

సుబ్బారావు భార్యకు మాత్రం అతన్ని చంపి వెయ్యి ముక్కలు చెయ్యాలన్నంత... కోపం వచ్చింది.

అందుకే శైలజను గుమ్మం దగ్గరే ఆపి... వచ్చిన విషయం అయిష్టంగానే చెప్పింది.

శైలజ తెచ్చిన ఫైళ్లపై సంతకం చేస్తూ–

"వనజా! శైలుకు టీ!" అన్నాడు సుబ్బారావు.


"అది కూడా వేరే చెప్పాలా?" అనుకుంటూ కోపంగా కిచెన్‌లోకి వెళ్ళింది వనజ.

కొద్ది సేపట్లో పని మనిషి టీ తెచ్చి శైలజకి ఇచ్చింది.

పనిమనిషి సరాసరి వనజ దగ్గరికెళ్లి–

"చూసారా అమ్మగారు! మిమ్మల్ని వనజ అంటూ... అయ్యగారు దాన్ని శైలూ అంటూ ఎంత స్టైల్‌గా పిలుస్తున్నారో?" అంది.

"అంతా చూస్తూనే ఉన్నానే..." కోపంగా అంది వనజ.




"అమ్మగారు! నేనొక విషయం చెబుతాను. మీరు నన్నేమి అనవద్దు. బయట అందరు అనుకున్నదే చెబుతున్నాను. అయ్యగారికి, ఆ శైలజకు మధ్య ఏదో సంబంధం ఉందనీ..."

"నిజమా?" ఆశ్చర్యంగా చూసింది వనజ.

"మీరు ఆలస్యం చేస్తే... అది అయ్యగారిని మీకు దూరం చేస్తుంది. మీరు నాకు ఒక ఇరవై వేలు ఇవ్వండి... మంత్రించిన తాయత్తు తెస్తాను. అది అయ్యగారికి కడ్తే, మీ కొంగు బట్టుకొని తిరుగుతారు. మా అక్క పని చేసే ఇంట్లో కూడ ఆయన రహస్యంగా రెండో కాపురం పెట్టి, భార్యను ప్రతి రోజు హింసించే వాడు... ఆమె మా అక్కకు తన బాధ చెప్తే తాయత్తు కొని తీసుకెళ్లి ఇచ్చింది. అప్పట్నుండి వారు మంచిగా కలిసి ఉంటున్నారు..." మెల్లగా చెప్పింది పనిమనిషి.

"ఆయన మంచివాడేనే..." వనజ మాటలు పూర్తి కాకముందే...

"మీకేమి తెలియదు అమ్మగారు! నేను మీ మంచికే చెబుతున్నాను. ఆ పై మీ ఇష్టం!" విసురుగా వెళ్లిపోయింది పనిమనిషి.

గత రెండు నెలల నుండి వారిద్దరి విషయాన్ని పదే పదే ప్రస్తావిస్తూ, సానుభూతి ప్రకటిస్తూ... వనజకు మనశ్శాంతి లేకుండా చేస్తుంది.

ఏదో ఒకటి ఆలోచించి దీనికి ముగింపు పలకాలని నిర్ణయించుకుంది వనజ.

మరుసటి రోజు పనిమనిషి ఇంటికి వెళ్ళగానే బెడ్ రూమ్‌లో ఇద్దరి నవ్వులు వినిపిస్తున్నాయి.

అందులో ఒకరు శైలజ.

మరొకరు వనజ.

పనిమనిషి మెల్లగా తొంగి చూసింది.

ఒక్కసారిగా షాక్ తింది.

"అంతా పని చేసిందా?!" ఆశ్చర్యంగా అడిగింది శైలజ.

"రెండు నెలల నుండి ఇదే గోల!"

"మరిప్పుడు ఎలా?" ఆసక్తిగా అడిగింది శైలజ.

"పని మనిషిని ఈ రోజు నుండి బందు చేయమని చెప్తాను."

పనిమనిషి కంగారు పడి బెడ్‌రూమ్‌లోకి

వెళ్లి వనజ కాళ్లపై బడింది.

"అమ్మగారు! నన్ను క్షమించండమ్మా!" బతిమిలాడింది పనిమనిషి.

"చూడు గంగ! శైలజ నా బెస్ట్ ఫ్రెండ్. పైగా చిన్నప్పటి క్లాస్‌మేట్... మావారికి ఆఫీస్ సెక్రటరీ కావడం వల్ల వారు కలిసి కొన్నిసార్లు జర్నీ చేయవచ్చు. అంతమాత్రాన లేనిపోని పుకార్లు తయారు చేసి నా మనసు కలుషితం చెయ్యడానికి ప్రయత్నాలు చేస్తావా?!.. దాన్ని అవకాశంగా తీసుకుని డబ్బులు గుంజే పథకాలు ఆలోచిస్తావా?! నీ గురించి పూర్తిగా తెలుసుకోడానికే నేను చాలాసార్లు నటించాను. ప్రతిరోజూ నువ్వు చెప్పే విషయాలు విని మేము రోజూ నవ్వుకుంటున్నాము. ఇక వెళ్ళు! కొత్త పనిమనిషి కొద్దిసేపట్లో వస్తుంది. వెళ్ళు!! మళ్లీ కనిపించకు!!" అంది వనజ.

పనిమనిషి ఎంతగా ప్రాధేయ పడినా వనజ శాంతించలేదు.

పచ్చని కాపురాల్లో నిప్పులు గుమ్మరించే ఇలాంటి వారిని క్షమించకూడదని నిర్ణయించుకుంది.

వనజ మనసు కరగడం లేదని తెలుసుకున్న పని మనిషి చేసేదేమీ లేక వెళ్ళిపోయింది.

వారిద్దరి నవ్వులకు మరొకరి నవ్వు తోడైంది.



# సైలెన్సర్



DAYAKAR



# ఖమ్మంలో వైభవంగా జరిగిన 'వెంటపల్లి' కొవిడ్ కార్టూన్ల ప్రదర్శన




**నా**ర్వే దేశపు ప్రఖ్యాత కళా సంస్థ టూన్స్ మాగ్ 2020 సంవత్సరానికి గానూ మదర్ ఎర్త్ అన్న అంశంతో వరల్డ్ కార్టూనిస్ట్ అఫ్ ది ఇయర్ 2020 అంతర్జాతీయ అవార్డ్ కోసం నిర్వహించిన కార్టూన్ పోటీలలో మన దేశానికి చెందిన మన తెలుగు కార్టూనిస్ట్ శ్రీ వెంటపల్లి సత్యనారాయణ 'షెకింగ్ ది వరల్డ్ బై కొవిడ్-19'అన్న పేరుతో వేసిన కార్టూన్ అంతర్జాతీయంగా అత్యధిక వీక్షణలతో ప్రపంచ వ్యాప్త ప్రేక్షకులచే అత్యధిక ఓట్లు సాధించి 2020 సంవత్సరానికి **'వరల్డ్ బెస్ట్ కార్టూనిస్ట్ ఆఫ్ ది ఇయర్ 2020'** అవార్డ్ ని గెల్చుకుంది.



ఈ సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీ వెంటపల్లి సత్యనారాయణ 'కోవిడ్-19' నేపథ్యంలో వేసిన కార్టూన్లతో ది.21.02.2021 నాడు ఖమ్మం జిల్లా ఖజానా శాఖ కార్యాలయ సమావేశ ప్రాంగణంలో The Impact of Covid-19 పేరుతో వేసిన యాభై కార్టూన్లతో ప్రదర్శనను ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్.వి.కర్ణన్, ఆయన సతీమణి జిల్లా పరిషత్ C.E.O శ్రీమతి ప్రియాంక ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన అన్ని శాఖల అధికారులతో పాటు వివిధ ప్రాంతాల నుండి చిత్రకారులు, చిత్రకళా రచయితలు శ్రీమాకినీడి సూర్య భాస్కర్, బీర శ్రీనివాస్, కార్టూనిస్ట్ మిత్రులు హాస్యానందం ఎడిటర్ శ్రీ పి.రాము, సీనియర్ కార్టూనిస్ట్ బాచి, గాలి వేణుగోపాల్, అంతోటి ప్రభాకర్, అర్జున్, సుభాని, తదితరులు పాల్గొని వెంటపల్లి కార్టూన్లలోని విశిష్టతను కొనియాడారు .



ముఖ్యంగా జిల్లా కలెక్టర్ శ్రీ కర్ణన్ దంపతులు వారి చిన్నపిల్లతో సహా ఈ కార్టూన్ ప్రదర్శనకు విచ్చేసి చివరి వరకు వుండి వెంటపల్లి కార్టూన్లలో వ్యక్త పరిచిన సామాజిక సందేశాన్ని ప్రత్యేకంగా కొనియాడారు.

చివరిగా టూన్స్ మాగ్ నార్వే వారు పంపిన ధ్రువపత్రం సర్టిఫికేట్‌తో పాటు దుశ్శాలువతో వెంటపల్లి దంపతులను సన్మానించిన అనంతరం హాస్యానందం రాముగారితో పాటు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన కార్టూనిస్ట్ మిత్రులు కూడా వెంటపల్లిని ప్రభాకర్ వేసిన వెంటపల్లి కేరికేచర్ని బహుకరిస్తూ ఘనంగా సన్మానించారు.



తమ అధికారి అయిన వెంటపల్లి పై అభిమానంతో ఒక పెద్ద పండుగను తలపించేలా ఈ కార్టూన్ ప్రదర్శనను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖజానా సిబ్బంది యావత్తూ నిర్వహించడం అభినందించదగ్గ విషయం.

# యక్షిణి 2020!

దినవహి సత్యవతి-9790752180

**మేకలాపురమనే గ్రామంలో బాలమురుగనాథం వజ్రేందనాథమని ఇద్దరు స్నేహితులు పక్కపక్క ఇళ్ళల్లో ఉంటున్నారు. ఇద్దరూ పౌరోహిత్యం చేసుకుని కడుపు నింపు కుంటున్నారు. ఒకరినొకరు 'బాలా' అనీ 'వజ్రం' అనీ పిలుచుకుంటారు.**

**ఆ చుట్టుప్రక్కల మూడు నాలుగు గ్రామాలకీ వీళ్ళిద్దరే పురోహితులు కావటాన తిండికి ఇబ్బంది లేకుండా గడిచిపోతోంది జీవితం.**

బాలా కంటే ఏడాది చిన్నవాడు వజ్రం. ఎక్కడికి వెళ్ళినా ఇద్దరూ జంటగా వెళ్ళడం ఏ పని చేసినా, ఆఖరికి చెంబులు పట్టుకుని చెరువు గట్టుకి 'ఆ పనికి' వెళ్ళినా (వీళ్లకింకా స్వచ్ఛ భారత్ గురించి తెలియదులెండి పాపం!), కలిసి వెళ్ళడం...ఏళ్ళతరబడీ చూసీ చూసీ గ్రామస్తులు, ఇద్దరి పేర్లలో మొదటి అక్షరాలని చేర్చి, ముద్దుగా 'బావ'లూ అని పిలిచేవారు.

"ఆహా భలే! ఊరివాళ్ళు మనకి బంధం కూడా కలిపేరు" అనుకుని మురిసిపోయారు.

'ఈ బంధం' మీరనుకునే 'ఈ' కాలపు 'ఆ బంధం' అనుకుని పొరపడేరు సుమండీ!

నా అన్నవాళ్ళు లేకపోవడం, పెద్ద అంద గాళ్ళు కాకపోవడం, ఆస్తిపాస్తులంటూ ఏమీ లేకపోవడం...ఇలా కారణాలేమైతేనేమి ముప్పై దాటుతున్నా ఇంకా బ్రహ్మచరులుగానే ఉండి పోయారు బా...వ...లు!

చిన్నతనంనుంచీ ఇరువురినీ ఎరిగున్న పెద్దలు 'అయ్యో పాపం' అని జాలిపడినా ఊళ్ళో కుర్రకారు మాత్రం-


"మన బావలకోసం అక్కలెక్కడ పుట్టా రోరా?"

"పాపం ఇంకా పుట్టలేదేమోరా?"

"బావా బావా పన్నీరూ... అక్కలనెప్పుడు తెస్తారూ?"

"భలె భలే పెదబావా భళిరే భళిరే అహా చినబావా..." పాటలు పాడుతూ పరాచికా లాడి ఏడ్పించటం, బావలు ముఖం గంటు పెట్టుకోవడం పరిపాటి అయిపోయింది.

ఇలా ఉండగా మేకలాపురం పక్కగ్రామం కుక్కుటాపురంలో... ఒక ధనవంతుల ఇంట్లో నాలుగు రోజులు పూజలు చేయించే పని తగిలింది బావలకి. అయితే వచ్చిన చిక్కల్లా ఇక్కడ నుంచి అక్కడికి వెళ్ళాలంట మధ్యనున్న చిట్ట డవి దాటాలి అందుకు ఎంత లేదన్నా సుమారు నాలుగు గంటలపైనే పడుతుంది.




మర్నాడు బయలుదేరి వెళ్ళాలనగా బాలాకి ఒంట్లో నలతగా అనిపించి– "ఒరే వజ్రం! నువ్వు ముందు వెళ్ళి కార్యక్రమాలు మొదలు పెట్టరా! నేను ఇవాళ విశ్రాంతి తీసుకుని ఆ మర్నాడు పొద్దున్నే బయలుదేరొస్తాను!" అన్నాడు.

"అమ్మో! నేనొక్కడినా?! అందులోనూ ఆ చిట్టడవిలోంచా... వద్దు బాబూ!!" భయంగా అన్నాడు వజ్రం.

"ఓరి పిరికి సన్నాసీ! అలా అంటే ఎలా గరా? నిక్షేపంలాంటి బేరం చేజారిపోతుంది! పైగా ఈ మధ్య ఆ ఊర్లో ఎవడో మనకి పోటీగా తయారై బేరాలన్నీ లాక్కుందామని ప్రయత్నిస్తున్నాడట!"

"ఏడిసాడు! నేనలా జరగనిస్తానా! సర్లే వెళ తాను కానీ నువ్వు మాత్రం తప్పక రావాలి..." వాగ్దానం తీసుకున్నాడు.

"జాగ్రత్తగా వెళ్ళు! సమయానికి తిను. మంచినీళ్ళు పెట్టుకున్నావా దగ్గర? ఫోను పెట్టు కున్నావా? అదిక్కడా అక్కడా పెట్టేయకు. మధ్య మధ్యలో చేస్తుండు!" కనపడేంతవరకూ వజ్రా నికి ఆ జాగ్రత్తలు ఈ జాగ్రత్తలూ చెప్పీ చెప్పీ సొమ్మసిల్లి పడుకుండిపోయాడు బాలా.

స్నేహితుడికి తనపై ఉన్న ప్రేమకి లోలోన ఆనందిస్తూనే... 'ఇప్పటివరకూ ఒక్కడినే ఏ పూజలకీ వెళ్ళలేదు. అందునా ఈ అడవి లోంచి!... క్రూరజంతువులు దగ్గరకొస్తే తరమ డానికి కర్ర దగ్గరున్నా ఏదో భయంగా ఉంది. 'దేవుడా నువ్వే రక్ష' ఆంజనేయ దండకం చదువుతూ నడక సాగించాడు వజ్రం.

దాహం వేసి నీళ్ళు త్రాగుదామని చూస్తే సీసా ఖాళీ...'అయ్యో నీళ్ళు లేవే! అదే పనిగా తాగుతుంటే మరి అయిపోవూ... ఇప్పుడెలా?' చుట్టుప్రక్కల చూసాడు.

కొంచం దూరంలో నీళ్ళతో కళకళలాడుతూ పెద్ద చెరువు కనిపించేసరికి ప్రాణం లేచొచ్చి గబగబా అడుగులు వేసాడు.

చేతి సంచీ గట్టు మీద పెట్టి చెరువులో

దిగబోతుండగా "ఓరీ ఆగక్కడ!" హూంకరింపు వినిపించింది.

అంతే!...ఒక్క గెంతులో గట్టుపైకొచ్చి భయంతో వణుకుతూ... "ఎ.. ఎవ్.. ఎవర్... ఎవరక్కడ?" కీచుగా అరిచాడు.

ఎంతసేపటికీ సమాధానం రాకపోయేటప్పటికి ' దాహంతో నోరు పిడచగట్టుకు పోయి బుర్ర పనిచేయక నేనే భ్రమ పడ్డానేమో?' మళ్ళీ చెరువులోకి దిగడానికి ఉపక్రమించాడు.

"ఓరీ! చెప్తుంటే నీక్కాదూ నువ్వు చెరువులోకి దిగరాదు!" ఈసారి మరింత బిగ్గరగా హూంకరిస్తూ, ఆడమనిషి ముఖం కొండచిలువ శరీరం ఉన్న ఒక ఆకారం చెరువులోంచి ప్రత్యక్షమైంది.

"అమ్మో బాబో! కాపాడండీ!! రక్షించండీ!!" బిగ్గరగా కేకలు పెట్టాడు.

"హుష్! నోర్మూసేయ్!! అరుపులు వింటే నాకెక్కడో మండుతుంది" కసిరింది ఆకారం.

"ఎక్కడో చెప్పవా...చెప్పవా?" భయం సంగతి మర్చిపోయి ఆసక్తిగా అడిగాడు వజ్రం.

"నోర్ముయ్! అది నీకు అనవసరం. నువ్వెవరు ఇక్కడికెందుకు వచ్చావు? చెప్పు! లేకపోతే నిన్ను తినేస్తాను!"

"అసలు ముందు నువ్వెవరో ఈ చెరువులో ఎందుకున్నావో చెప్పు?!" దబాయించాడు.

"నన్ను యక్షిణి అంటారు. ఈ చెరువు నా నివాసం"

"ఓహో అలాగా! సర్లే నాకు దాహం వేస్తోంది కాసిని నీళ్ళు తాగి ఇదిగో ఇందులో పట్టుకుని నా దారిన నేను పోతా!" సీసా చూపిస్తూ అన్నాడు.



"నీళ్ళు త్రాగుతావేం? అయితే ముందు అటు చూడు!"

యక్షిణి సూచించిన వైపు చూడగా దూరంగా చెట్టు క్రింద కుళాయి ఉన్న ఒక కుండ కనిపించింది. దానిపై ఏదో వ్రాసుంది...కళ్ళు చికిలించుకుని చదివాడు 'చేతులు శుభ్రం చేసుకునే ఔషధం' అనుంది.

"అదేమిటీ?"

"ముందక్కడ చేతులు కడుక్కుని ఆ తరువాత ఇక్కడికి రా!" గదిమింది యక్షిణి.

"ఎందుకూ అదేదో ఇక్కడే కడుక్కుంటానూ!" వంగాడు.

"వీల్లేదు! దాంతోనే కడుక్కోవాలి!!"


"చోద్యం కాకపోతే ఎవరైనా మందు నీళ్ళతో చెయ్యి కడుక్కుని మంచి నీళ్ళు త్రాగుతారా?"

"అంటే నేను చేస్తే చోద్యం మీరు చేస్తే సముచితమూనా? ఇప్పుడు మీ మనుషులంతా అది చేస్తున్నారటగా అదేదో సానీ... ఆ... సానిజరంట దానితో చేతులు కడుక్కుంటేగానీ ఏదీ తినట్లేదూ తాగటంలేదట కదా?"

"సానిజరా!... అదేంటబ్బా!?" బుర్రగోక్కుని కాసేపటికి అర్థమై ఫెళఫెళా నవ్వుతూ–

"ఓహ్హో... హ్హో.. చంపావు పో! సాని... వెలయాలు కాదు...శానిటైజర్... ఈ మధ్య కొరోనా అనీ ఒకటి పట్టుకుందిలే మానవ లోకాన్ని. దాని బారిన పడకుండా ఉండటానికి అలా చేస్తున్నాము"

"అదే మరి! అదేదో మీనుంచి అంటకుండా





నా జాగ్రత్తలో నేనున్నాను. ఆట్టే వాగక చేతులు కడుక్కో ఫో!!"

ఈసురోమంటూ వెళ్ళి చేయికడుక్కొచ్చి చెరువులో దిగబోతుండగా– "ఆగు!!" మళ్ళీ యక్షిణి వారింపుకి తలెత్తి చూసాడు...

✦✦✦

సొమ్మసిల్లి పడుకుండిపోయిన బాలా, గాలికి కిటికీ కొట్టుకున్న శబ్దానికి, ఉలిక్కిపడి లేచి సమయం చూసాడు. సాయంత్రం ఆరయ్యింది. చటుక్కున లేచి కూర్చుని ఫోన్ చూసాడు...ఎవరూ చేయలేదు.

"వెళ్ళే ముందు లక్షసార్లు చెప్పాను... ఫోన్ చేస్తుండరా అని. ఈ మధ్య బొత్తిగా లక్ష్యపెట్టడం మానేసాడు.... ఏ చెట్టు కిందో పడి




నిద్రోతున్నాడేమో!" నుదురు బాదుకుని ఫోన్ కోసం ఎదురు చూడసాగాడు.

అయితే రాత్రి పదైనా వజ్రం నుంచి ఫోన్ రాకపోవడంతో– "ఎంత నెమ్మదిగా నడిచినా ఈ పాటికి చేరి ఉండాలే" అనుకుని పౌరోహిత్యం చేయాల్సిన ఇంటికి ఫోన్ చేసాడు.

"హలో ఎవరూ?" అవతలినుంచి బొంగురు గొంతు .

"జగన్నాథంగారినీ....పిలుస్తారా?"

"ఇక్కడ ఆ పేరున్న వాళ్ళెవరూ లేరయ్యా!"

బాలాకి చటుక్కున గుర్తొచ్చింది... జగన్నాథం 10 నిమిషాలకోసారి 20 సెకన్లు అన్నీ మర్చిపోతుంటాడనీ... అందుకని అందరూ అతనని గజనీ అని పిలుస్తారనీ ఆమాటున అతని అసలు పేరు మరుగునపడిపోయిందనీ ఎవరో చెప్పడం...

"అబ్బా! అదేనయ్యా గజనీగారనీ ఉన్నారే... పిలవండి కొంచం!"

"పిలవడమేంటి నీ పిండాకూడు... నేనే ఆ గజనీని ఇంతకీ నువ్వెవరో చెప్పి తగలడు!" అరిచినంత పనిజేసాడు.

"రామ! రామా!!ఇన్ని అపభ్రంశపు మాటలు మాట్లాడే వీడు పురోహితుడెలా అయ్యాడో ఖర్మ" తిట్టుకుని– "నేనయ్యా బావని" అన్నాడు.

"బావా ఎవరికీ?" సందేహం సదరు గజనీ గొంతులో.

"ఛ! ఛ!! ఏంటిదీ నేను కూడా! వాడ్ని అనడమెందుకూ మమ్మల్నీ అందరూ బావలు

బావలూ అని పిలవడంతో మా అసలు పేర్లు మర్చేపోయాను సుమా" అనుకుని–

"ఆఁ! ఆ... అదేనయ్యా నేను బాలనాథాన్ని! మావాడు వజ్రం చేరుకున్నాడా?!" గబగబా ఉపోద్ఘాతంతో సహా గుక్కతిప్పుకోకుండా అయిదే అయిదు నిమిషాల్లో అడిగేసాడు.

"ఎక్కడా... ఇంకా దిగబడందే?... ఇక్కడ పూజకి అంతా సిద్ధంగా ఉంది. ఇంకాసేపు చూసి అదేదో నేనే మొదలెట్టి ఛస్తాను. ఇక పెట్టేయ్!" ఫోన్ కట్ చేసాడు గజనీ ఉరఫ్ జగన్నాథం.

వజ్రం ఏమయ్యాడోననుకుంటూ... "బేరం పోతే పోయింది ఒక్కణ్ణీ పంపించకుండా ఉండాల్సిందేమో...గమ్మున తెల్లారితే బాగుండు" మిత్రుణ్ణి కాపాడమని దేవుణ్ణి ప్రార్థిస్తూ కోడి కూసీ కూయగానే అడవి బాట పట్టాడు బాల.


✦✦✦

చెరువులోకి దిగి నీళ్ళు త్రాగబోతున్న తనని యక్షిణి రెండవసారి కూడా ఆపేటప్పటికి...

"నువ్వు చెప్పినట్లే చేసాగా ఇంకేంటీ?" విసుక్కున్నాడు వజ్ర.

"ఊరికే చిరాకుపడక! నిన్ను ఐదు ప్రశ్నలడుగుతాను వాటికి సరైన సమాధానాలు చెప్తేనే నీళ్ళు త్రాగడానికి అనుమతిస్తాను... లేకుంటే నిన్ను తినేస్తాను!"

"మధ్యలో ఈ తిరకాసేంటీ? ఈ ప్రశ్నలేంటీ చెప్పలేకపోతే తినేయడమేంటీ?" భయంతో అరిచాడు.




"అదంతే...ఇది నా చెరువు నా ఇష్టం!"

"చెరువులూ చెట్లూ అన్నీ అందరికీ చెందుతాయి!" దబాయించాడు.

"అబ్బో! అంత తెలుస్తే నా ప్రశ్నలకి సమాధానం చెప్పి నీళ్ళు త్రాగి పో!"

చటుక్కున జ్ఞప్తికి వచ్చింది శాస్త్రాలలో చదివిన యక్ష ప్రశ్నల గురించి...'ఓహో! అదన్న మాట సంగతి. అప్పుడు ధర్మరాజుని అడిగినట్లే ఇప్పుడు నన్ను అడుగుతుందన్నమాట! హూ! అడగనీ ఈ యక్షిణికి తెలీదు... నేను అన్ని శాస్త్రాలూ అవపోసన పట్టాననీ'

"ఏమిటి ఆలోచనలోపడ్డావు తప్పించుకుందామనా?"

"నాకంత అవసరం లేదు... ఏవో ప్రశ్నలన్నావుగా అడుగు!" బింకం ప్రదర్శించాడు.

"నా మొదటి ప్రశ్న : గాలికన్నా వేగంగా ప్రయాణించేది ఏది?"

'ఆ...తెలుసు తెలుసు ఇది అలనాటి యక్ష ప్రశ్నల్లో మొదటిది. ఓస్ ఇంత తేలిక ప్రశ్నా' అనుకుని "మనసు!" ఠక్కున చెప్పాడు.

"తప్పు" ఠపీమని కొట్టిపారేసింది యక్షిణి.

'అదెలా? నాకు గుర్తున్నంతవరకూ ఇదేనే జవాబు?' వజ్ర ప్రతిఘటించబోయేలోగానే రెండవ ప్రశ్న సంధించింది– "మానవుడికి సహాయపడేది ఏది?"

"ధైర్యం!" ఇది కచ్చితంగా సరైన జవాబే ధీమాగా ఉన్నాడు వజ్ర.

"మళ్ళీ తప్పు!"

"జ్ఞానం అంటే ఏమిటి?"


"మంచి చెడ్డల్ని గుర్తించగలగడం!"

"ఒరే! నువ్వొట్టి శుంఠవని నాకర్థమవుతోంది!" ఆ మాటలకి వజ్రానికి కోపం వచ్చినా తమాయించుకుని– "అంతా మోసం! సరైన జవాబులే చెప్తున్నా... నన్ను తినొచ్చనీ తప్పలంటున్నావు!" గోల పెట్టాడు.

"మీ మనుషులలాగా కాదు నేను ధర్మానికి కట్టుబడి ఉంటాను. నువ్వు అన్నీ తప్పు సమాధానాలే చెప్తున్నావు. ఇక నోరుమూసుకుని నాల్గవ ప్రశ్న విను: మూర్ఖుడెవడు?"

"ధర్మం తెలియక అడ్డంగా వాదించేవాడు"

"నీకు చావు మూడింది!" వజ్రాకి కళ్ళమ్మట నీళ్ళొక్కటే తక్కువ... కాళ్ళు వణకటం మొద



లెట్టాయి. అసలే దాహం తీరకుంటే భయంతో ఇప్పుడు నాలుక మరింత పిడుచ కట్టింది.

"మానవాళికి కావల్సిందేమిటీ?"

"శాంతి!"

"నువ్వు ఉత్తి శుంఠవి కాదు పరమ శుంఠవి. చివరిసారిగా ఆ దైవాన్ని ప్రార్థించుకో!"

"వద్దు! వద్దు!! నన్ను చంపకు" ఏడుపు మొదలెట్టాడు.

"సర్లే! చాలా రాత్రైంది నాకూ ఆకలి చచ్చి నిద్రొస్తోంది. నన్ను తాకకుండా అలా గట్టు మీద దూరంగా కూర్చో. ముక్కుకి ముసుగు పెట్టుకో ఇప్పుడైనా. అసలే కొరోనా రోజులు కూడానూ" అదమాయించి వజ్రం చుట్టూరా తన శరీరాన్ని కాపలాగా చుట్టి నిద్రలోకి జారుకుంది యక్షిణి.

తనకి రోజులు చెల్లాయని అర్థమై "ఒరేయ్ బాలా నిన్ను చూడకుండానే పోతున్నానురా" భయంతో దైవ స్మరణ చేస్తూ అలా రాత్రంతా కూర్చున్నాడు వజ్రం.

✦✦✦


అడవిమార్గాన వడివడిగా నడుచుకుంటూ వస్తున్న బాలనాథం, చెరువు గట్టున పెద్ద పాము చుట్టా మధ్యలో కునికిపాట్లు పడుతున్న స్నేహితుడూ కనిపించగానే సంతోషంతో–

"ఒరేయ్ వజ్రం!" బిగ్గరగా పిలిచాడు.

"ఒరే బాలా వచ్చావా!...నన్ను కాపాడరా!"

"భయపడకు నేనొచ్చేసాగా. ఏమైందిరా?"

ఈ గోలకి యక్షిణికి నిద్రాభంగమై...




"ఎవడురా అదీ?" హూంకరించింది.

"ముందు నువ్వెవరో చెప్పు? ఎందుకు నా మిత్రుడిని బంధించావు?" గద్దించాడు బాల.

"ఓహో! చిన్న శుంఠకి పెద్ద శుంఠ తోడన్న మాట. నాకు ఆకలేస్తోంది. ముందు వీడ్ని తిని ఆ తరువాత నీ సంగతి చూస్తాను!" వజ్రాన్ని మింగడానికి నోరు తెరిచింది.

"అరే! ఎలా కనిపెట్టావు వాడు నాకంటే వయసులో పెద్దని?"

"మరదే సంధి ప్రేలాపన అంటే... ఏరా మృత్యువుతో చెలగాటమాడుతున్నావా?" వికటాట్టహాసం చేసింది యక్షిణి.

"వజ్రం! నోర్మూయ్యరా!" కసిరి... "అమ్మా! అసలు నా మిత్రుడు చేసిన తప్పేంటో చెప్పు!"

"ఏరా! నీకూ పైత్యం ప్రకోపించిందా నేను నీకు అమ్మలా కనిపిస్తున్నానా?" కరిచినంత పనిచేసింది.

"అయ్యో! తప్పుగా అర్థం చేసుకోకు. ప్రతి స్త్రీలో మాతృమూర్తిని చూడాలని శాస్త్రాలు చెప్పాయి కదా అందుకని అలా పిలిచాను. నిజానికి నీ అంత అద్భుత సౌందర్య రాశిని నేనింతవరకూ చూడలేదంటే నమ్ము!"

బాలా పొగడ్తలకి ఉబ్బితబ్బిబ్బై– "చూడబోతే సంస్కారిలా ఉన్నావు. అయితే విను"

అంతా సవివరంగా చెప్పి– "అలా వీడిక్కడ బందీ అయ్యాడు!" అని ముగించింది.

"నీ ప్రశ్నలకి నేను సమాధానం చెప్తాను. కానీ ముందు దాహంతో అలమటిస్తున్న నా మిత్రుడికి కాసిని మంచి నీళ్ళు తాగించనీ."


"సరే అలాగే కానీ, అయితే ముందు అదిగో అక్కడికి వెళ్ళి చేతులు కడుక్కుని రా!"

"ఆ అవసరం లేదు" భుజాన తగుల్చుకున్న సంచీలోంచి శానిటైజర్ తీసి చేతులు శుభ్రం చేసుకున్నాడు. ముక్కుకి మాస్కు తగుల్చుకుని మిత్రుడి దాహం తీర్చాడు.

"అబ్బో అబ్బో! అన్నీ పద్ధతిగా చేస్తున్నావే" మెచ్చుకుంది.

"సుందరీ ఇప్పుడు అడుగు నీ ప్రశ్నలు!"

"మొదటి ప్రశ్న: గాలి కంటే వేగంగా ప్రయాణించేది ఏది?" వచ్చినప్పట్నుంచీ యక్షిణి తీరు తెన్నులు గమనిస్తున్న బాలాకి అర్థమైంది... ఎలాంటి జవాబులు చెప్పాలో...



"కొరోనా" తడుముకోకుండా చెప్పాడు.

"భేష్! రెండవ ప్రశ్న: కష్ట కాలంలో మానవుడికి అక్కరకు వచ్చేది ఏమిటి?"

"శానిటైజరూ...మాస్కూ"

"శభాష్! మూడవ ప్రశ్న : జ్ఞానం అంటే ఏమిటి?"

"బతికుంటే బలుసాకు తినొచ్చని తెలిసి ఉండటం"

"అదుర్స్! నాల్గవ ప్రశ్న: మూర్ఖుడెవరు?"

"మహమ్మారి ప్రభావాన్ని తక్కువ అంచనా వేసి నాకేం కాదులే అని మోర విరుచుకు తిరిగేవాడు"

"అద్భుతః!... ఐదవదీ ఆఖరిదీ ప్రశ్న: మానవాళికి అత్యవసరంగా ఏం కావాలి?"

"వ్యాక్సిన్"

"ఆహా ఓహో! ఏం తెలివీ ఏం తెలివీ! అన్నీ నికార్సైన జవాబులే. నీ సమయస్ఫూర్తికి మెచ్చి మూడు వరాలు ప్రసాదిస్తున్నాను కోరుకో"

"నా స్నేహితుడికి ప్రాణ భిక్ష పెట్టు"

"తథాస్తు!"

"ఈ చెరువును అందరికీ దాహం తీర్చేలా అమృత తుల్యం చేసి ఇక్కడనుండి వెళ్ళిపో!"


"తథాస్తు!"

"మానవాళిని కొరోనా నుంచి కాపాడు"

"ఆహా! అది మాత్రం నా చేతిలో లేదు"

"ఎందుకని? మీకు మహత్తర శక్తులుంటాయని విన్నానే"

"ఉంటాయి! కానీ యమధర్మరాజు నుంచి




మాకు కచ్చితమైన ఆజ్ఞలు... అటువంటిది చేయవద్దని"

"అదేమిటీ ఎందుకనీ?" నివ్వెరపోయాడు.

"ఈ మహమ్మారి జన్మకి కారణం, తనంత గొప్పవాడు లేడనుకుని... విర్రవీగి ప్రకృతిని నిర్లక్ష్యం చేసిన మానవుడేనట. అది క్షమించరాని తప్పిదమనీ అందుకు మానవాళి శిక్ష అనుభవించాల్సిందేననీ చెప్పాడు!"

"అన్యాయం! ఏ ఒక్కరి తప్పువల్లనో అమాయకులు ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు కదా?"

"అది నిర్ణయించుకోవలసింది కూడా మీరే. ఇప్పటికైనా గుణపాఠం నేర్చుకుంటారో లేక ప్రపంచాన్ని గెలవాలన్న దురాశలో సవ్యమార్గం వీడి ఎదుటివాడిని తొక్కేసే కుటిల ఆలోచనలతో వినాశనాన్ని కొని తెచ్చుకుంటారో... మీ చేతుల్లోనే ఉన్నాయి మీ సుఖశాంతులు!"

"యక్షిణీ నాదొక సందేహం... నేను చెప్పిన జవాబులు పురాణంలో ధర్మరాజు చెప్పినవే కదా మరి తప్పన్నావేం?"

"అప్పటి కాలమాన పరిస్థితులని గణనలోకి తీసుకుంటే ఆ జవాబులు సరైనవి. కానీ ఇప్పటి కాలానికి మాత్రం బాలా సమాధానాలే అతుకుతాయి"

"అన్యాయం"


"అదంతే! నిర్వచనాలు కాలానుగుణంగానూ సందర్భానుసారంగానూ మారతాయి మరి! మీ పూర్వీకులు చెప్పినవి మీరు పాటిస్తున్నారా లేదుగా! అలాగే ఇదీనూ! ఇంక ఈ విషయంలో తర్కం అనవసరం!" ఖరాకండిగా చెప్పింది.

"అయితే నిన్ను యక్షిణి 2020 అని పిలుస్తా!" హుషారుగా ఈలవేసాడు.

"సంతోషం!... నీ ఇష్టం వచ్చినట్లు పిలుచుకో! నీకిచ్చిన మాట ప్రకారం చెరువును అమృతతుల్యం చేసాను... శుభం!" దీవించి మాయమైంది యక్షిణి.

"యక్షిణి 2020 జిందాబాద్!...యక్షిణి 2020 జిందాబాద్!!"

దిక్కులు పిక్కటిల్లేలా అరిచారు బావలు... ఉరఫ్ బాలనాథం... వజ్రనాథం!



# తర్కారావు కథలు



గంగాధర్ వడ్లమన్నాటి-9908445969

## మరుపు మంచిదే

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**




"లలితా! నేను ఆఫీసుకి వెళ్ళొస్తానూ..." అంటూ హడావుడిగా అడుగులు వేస్తూ వెళ్ళ బోతున్న మధుని- "ఏవండీ స్టాప్! టిప్‌టాప్‌గా తయారయ్యారు కానీ... లాప్‌టాప్ మరిచి పోయారు" అంటూ అందించింది.

దాన్ని అందుకుంటూ-"ఒహ్హో! థాంక్ యూ, లాప్‌టాప్ తీసుకుందామనుకుంటూనే మర్చి పోయి, రైటింగ్ పేడ్ తీసుకున్నాను. ఇదిగో అక్కడ పెట్టేయ్" అని ఆ పేడ్ ఆమెకి ఇచ్చేసి, లాప్ టాప్ తీసుకుని తన బ్యాగులో పెట్టుకుని ముందుకు నడిచాడు.

మధు అలా వెళ్ళగానే, శేఖరంగారు పళ్ళు పట పటా కొరికేస్తూ, "ఏవిటమ్మా ఇది! నా అల్లుడు ఎల్.ఈ.డీ బల్బులా ఉండాలని ఎంతో ఆశపడ్డాను.కానీ ఇలా ట్యూబ్‌లైట్‌లా ఉంటా డని ఊహించలేకపోయాను. నేనొచ్చినప్పటి నుండీ అల్లుడ్ని ఓ కంట కనిపెడుతూనే ఉన్నాను. కొన్నిటిని మర్చిపోతుంటే నువ్వు సెర్చ్ చేసి అందించడం... గుర్తు చేయడం చేస్తున్నావ్. అబ్బాయికి ఇంత మతిపరుపు ఉందని పెళ్ళికి ముందు వాళ్ళ వాళ్ళు మనకి కొద్దిగైనా చెప్పొద్దూ. మనల్ని ముద్దపప్పుల్ని చేసి, విషయం దాచి పెళ్ళి చేస్తారా ఆ టింగ్రీ గాళ్ళు" అసహనంతో కస్సుమన్నాడతను.

"నాన్నా! అది మరీ అంత పెద్ద మతిమరుపు ఏం కాదు.అప్పుడప్పుడూ కొన్ని గుర్తుండవు అంతే. అయినా ఈ కాలం అబ్బాయిలు ఎలా ఉంటున్నారో నీ కళ్ళతో కళ్ళజోడు పెట్టుకుని మరీ చూస్తున్నావ్ కదా! కానీ ఈయన అలా కాదు. వ్యసనాలు లేవు, చెడు సావాసాలు తెలి యవు. బంగాళదుంప సమోసాలు కాస్త ఎక్కువ తింటారనే మాటే కానీ, మోసాలు తెలియని బంగారం లాంటి మనిషి నాన్నా. నన్నూ బానే చూసుకుంటున్నారు. ఇంకేం కావాలి. పైగా, ఈ మరుపు వలన అప్పుడప్పుడూ భలే లాభాలు కూడా ఉన్నాయి తెలుసా?" అంటూ ఓ క్షణం స్ప్రింగు మింగినట్టు కిక్కిక్కి అంటూ నవ్వేసింది లలిత .

"ఏవిటమ్మాయ్! నువ్ అంటున్నది...ఈ మరుపు మనిషితో కరువుప్రాంత వాసిలా లబలబలాడిపోతున్నావని నేననుకుంటుంటే, నువు లాభాలంటావేంటీ?!!" అడిగాడాయన నోరెళ్ళ బెడుతూ.

"ఇపుడు చెప్పు సుబ్బారావ్! ఆమె ఏం లాభాలు ఉన్నాయి అని తండ్రితో చెప్పి ఉంటుంది?" అడిగాడు తర్కారావ్.

"సింపుల్ సార్! అతని మరుపు, దెప్పిపొడిచే ప్పుడు పనికి వస్తుంది కదా సార్! మీకు మరుపు ఉంది మిమ్మల్ని చేసుకుని అనుభవిస్తున్నాను అంటూ సాధించి రాచి రంపాన పెట్టే అవ కాశం ఉంది కదా సార్! అంతేనా!" అడిగాడు నమ్మకంగా.

"బట్టతలకీ, మోకాలికి ముడేయాలంటే, నీకే చెల్లు... అలా తిట్టినా అతనికి తర్వాత ఏం గుర్తుండి చావదు కదా?... కనుక అసలు విషయం అది కాదు. ఆమె చెప్పిందేవిటంటే, పండక్కి పబ్బానికీ, చీర కొనుక్కోమని డబ్బులి చ్చేసిన సంగతి మర్చిపోయి మరలా ఇవ్వడం. వారానికి ఒకే సినిమా అని చెప్పి, మరుపుతో రెండు సార్లు తీసుకువెళ్ళడం, ఏదైనా అతనికి నచ్చని పని చేస్తే, అప్పటికి 'కై' అని అరిచి, తర్వాత కొద్ది సేపటికే మామూలైపోవడం వంటి లాభాలున్నాయి.


ఒకవేళ అది ముదిరితే కుదిరించడానికి బోలెడుమంది డాక్టర్లు ఉండనే ఉన్నారు అని ఆమె చెప్పడంతో శేఖరంగారు హమ్మయ్య అని హాయిగా ఊపిరి పీల్చుకున్నారు మరి. అదీ అసలు సంగతి....

నువ్వు చెప్పలేక పోయావు కనుక ఈ సారి కూడా నీ జీతం పెంచడం జరగదు" అని తర్కారావు చెప్పగానే...

"మీ తర్కం మీదే కానీ నా తరపు అర్థం చేసుకోరు కదా?" అనుకుంటూ అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు సుబ్బారావు.

# మూగ మనసులు

**రఘు**













**వనజశ్రీ**



# 100 మంది కార్టూనిస్టుల కార్టూన్ ప్రదర్శన

## అందరూ ఆహ్వానితులే!

**ప్రముఖ కార్టూనిస్టు శ్రీ బాచిగారి సహకారంతో**

**ఈ కార్టూన్ ప్రదర్శనని**

**ఏర్పాటు చేస్తుంది.**

**తేదీ:** 21-03-2021

**సమయం:** ఉదయం 10 గంటల నుండి
సాయంకాలం 6 గంటల వరకు

**వేదిక:** మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రం,
రాఘవయ్య పార్క్ ఎదురు రోడ్డు,
బందరు రోడ్డు, విజయవాడ.




## నవ్వు కోవా?!

దూరబ్బంధువులకైనా, దగ్గరి స్నేహితులకైనా, వృద్ధాశ్రమాల్లో పెద్ద వారికైనా,
ఎవరికైనా బహుమతిగా ఇవ్వదగిన నవ్వుల బుట్ట!!
ఇందులో -భారత ఉప రాష్ట్రపతి శ్రీ వెంకయ్య నాయుడు గారి
అభినందనలతో-ఎస్పీ బాలు గారికి అంకితం
ఇవ్వబడిన-200 కు పైగా నవ్వుల
సంకలనం ఒకటైతే...
రెండవది 38 వారాలపాటు ఆంధ్రజ్యోతి
ఆదివారం సంచికలో చెప్పిన కామెడీ
కబుర్ల పోగు ఒకటి!
ఈ రెండూ ప్రత్యేక ఆఫర్‌గా 10 శాతం
రాయితీతో తపాలా ఖర్చులు భరించి మీకు
అందజేస్తాం. నవ్వుకోవాలనుకునే వారందరికీ
ఇవి నవ్వు 'కోవా' లే!!




**సెల్ 9440542950 నెంబర్‌కి రూ.180/- గూగుల్ పే చెయ్యండి చాలు.**


Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P






With Jaquar Taps

Best Cartoon of the Month




**Sambamurty Enterprises**
12-10-04, Convent Street,
Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548

Hasyanandam March 2021. RNI No. APTEL 08387/01/1/2003-TC

THE WEEK - NIELSEN SURVEY 2014
7th Best Hospital in India
ORTHOPAEDICS HOSPITALS

# SUNSHINE HOSPITALS

Dr. Gurava Reddy & Associates



## We are the largest JOINT family and are heads (and knees, hips & spine) above the rest

SUNSHINE BONE & JOINT INSTITUTE

# SUNSHINE HEART INSTITUTE

## Our Expert CARDIOLOGY & CT Surgery Team

24hr HEART CARE



### Honours in Joint Replacement Surgery

- **Highest** number of Joint Replacements per year in South India
- **Second** Highest Number of Joint Replacements Per Year in ASIA
- **10,000** Joint Replacements at Sunshine in 4 Years
- **20,000** Joint Replacements by Dr. A.V. Gurava Reddy

### Infrastructure Highlights

- 350-bed facility.
- Multi-super specialty hospital.
- Entire floor dedicated to Critical Care
- 14 modular Operating Theaters with laminar airflow.
- Exclusive floor for trauma suite - 25 ER beds, X-ray units, multi-slice CT scan & 1.5 Tesla MRI scan, Cathlab, 2 operative rooms and 10-bed trauma ICU emergency with separate entry for ambulance round-the-clock.

### Multi-Super Specialty Services :

Orthopaedics | Joint Replacements | Cardiology | Cardiothoracic Surgery | Critical Care & Pain Management | Anaesthesiology | Electrophysiology | Emergency & Trauma | Minimal Access Surgery | Neurology | Neurosurgery | Oncology | Medical Oncology | Surgical Oncology | Nephrology | Pulmonology | Internal Medicine | General Surgery | Vascular Surgery | Spine Surgery | Obstetrics & Gynaecology | Paediatrics | Paediatric Surgery | Bariatric Surgery | Plastic & Cosmetic Surgery | Urology | Endocrinology & Diabetology | Gastroenterology | Surgical Gastroenterology | Rheumatology | Ophthalmology | ENT | Dental | Dermatology | Dialysis | Physiotherapy | Psychiatry | Dietetics & Nutrition | Bio-chemistry | Clinical Pathology | Micro-biology | Hepatology | Haematology | Radiology | CT Scan | MRI | Cath Lab | Blood Bank & Transfusion

**SUNSHINE HOSPITALS**

PG Road, Paradise, Sec-bad 03, Telangana, India
T: 44 55 00 00 / 43 44 45 46 F: 27 89 00 91
E: info@sunshinehospitals.com
F: facebook.com/sunshinehospitals
8008 108 108

**SUNSHINE HEART INSTITUTE**

PG Road, Paradise, Sec-bad 03, Telangana, India
T: 43 44 45 55 F: 27 84 32 85
E: info@sunshineheartinstitute.com
F: facebook.com/sunshineheartinstitute
8008 102 102

**SUNSHINE HOSPITALS BHUBANESWAR**

Spreading smiles in Odisha

Laxmi Sagar Square, Cuttak-Puri Road
Bhubaneswar, Odisha

www.sunshinehospitals.com